# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 25, ఆగస్టు 2024 | 16 పేజీలు




## కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమల్లో వేగం పెంచాలి



2లో..

# ఏజెన్సీలో డెంగ్యూ డేంజర్ బెల్స్



మన్యంలో మంచం పట్టిన పల్లెలు

కలుషితమవుతున్న మంచినీటిపై పట్టింపేది..

పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యంపై చిత్తశుద్ధి ఏది..

సీజనల్ వ్యాధులతో వణుకుతున్న గిరిజనం..

కీళ్ళనొప్పులతో మంచం పట్టిన డెంగ్యూ బాధితులు

పీహెచ్‌సి రికార్డుల్లో పాజిటివ్ కేసులు తక్కువ..

పల్లెల్లో పాజిటివ్ కేసులు సంఖ్య ఎక్కువ..

పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు జాడలేవని ఆరోపణలు...

ములుగు క్రైమ్, ప్రభాతవార్త : విషజ్వరాలతో జిల్లా మొత్తం చిగురుటాకులా వనికిపోతుంది. ఏజెన్సీ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో జ్వరాల బాధితులతో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, ప్రైవేటు ఆసుపత్రులు కిక్కిరిస్తున్నాయి. ఏజెన్సీలో డెంగ్యూ పంజా విసురుతుంది. ములుగు జిల్లాలో ప్రజలు విషజ్వరాలతో ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. పారిశుధ్య లోపంతో మన్యం మంచం పంట్టింది. గిరిజన గూడేల్లో అంతకంతకు పెరుగుతున్న డెంగ్యూ, మలేరియా కేసులు వెంకటాపురం (నూగూరు), వాజేడు, కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాల్లో బాధితుల సంఖ్య తక్కువగా ఉంటుంది. గ్రామాల్లో పాజిటివ్ కేసులు ఎక్కువగా ఉండడంతో వైద్య అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందనే ఆరోపణలు ఏజెన్సీ ప్రాంతంలో వినబడుతున్నాయి.



2 లో..

## ట్రాన్స్‌కో ఏఈ విధుల నుండి తొలగింపు

ఏఈ పై విచారణ మొదలెట్టిన అధికారులు

ఏఈ నిర్లక్ష్యంపై ఎస్ఈ, డీఈ ల ఆగ్రహం

విచారణలో నిజమని తేలితే ఏఈ పై కఠిన చర్యలు

భూపాలపల్లి ట్రాన్స్‌కో ఎస్.ఈ మల్సూర్ నాయక్

ములుగు ట్రాన్స్‌కో డీఈ పులుసం నాగేశ్వర్ రావు



2లో..










# కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమల్లో వేగం పెంచాలి

**ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుక్కొలా సాగితే వ్యతిరేకత తప్పుదు**

**రైతు భరోసా, పంటల భీమాపథకం, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, పింఛన్ల అమలుకు తక్షణం పూనుకోవాలి**

**రుణమాఫీ త్వరితగతిని పూర్తి చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**





**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనకకు అన్ని రీతిలో అమలవుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమెమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణం అర్హులైన రైతులందరికి రైతు భరోసా అందించాలని పంటల భీమా పథకం, కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్ల పెంపు లాంటి హామీలు అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసాకు సంబంధించి ఖరీఫ్ సీజన్ సగం పూర్తయినా కూడా విధి విధానాల కోసం అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేస్తున్నట్లుగా కనపడుతున్న దన్నారు. ధరణి స్థానంలో కొత్తగా రూపొందించిన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదాపై మరింత లోతుగాఆ చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకొని కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకురావాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ హామీ అమలు ఇలానే కొనసాగిస్తే ప్రజల్లో వ్యతిరేక వచ్చే పరిస్థితి ఉన్నదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 22వ తేది నుంచి మూడు రోజులుగా హన్మకొండలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాలు శనివారం ముగిశాయి. సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశాలలో సిపిఐ జాతీయ కార్యదర్శులు డా.కే.నారాయణ, సయ్యద్ అజీజాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్, ఎన్.బాలమల్లేష్, ఐటీ నరసింహా, కలవేణి శంకర్, ఎం.బాలనరసింహా తదితర నాయకులు పాల్గొన్నారు. శనివారం ముగింపు సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ సక్రమంగా కొనసాగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచుతూ చేసిన హామీ, ఆరోగ్య బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని కూనంనేని సాంబశివరావు అన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ హామీలు కొంత వరకు అమలవుతున్నా, పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం పలు సాంకేతిక కారణాల నేపథ్యంలో ఈ హామి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రధానమైన రూ.31వేల కోట్ల రునమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించి మూడు విడుతలుగా 21.66 లక్షల మందికి 18,540,24 కోట్లు మాత్రమే ఇచ్చిందని, రేషన్‌కార్డు, పాస్‌బుక్కు, రెండు లక్షల మించి రుణముంటే పై మొత్తం కట్టాలనే నిబంధనలు ఇతర సాంకేతిక కారణాలతో చాలా మందికి రుణమాఫీ జరగలేదని ఆయన వివరించారు. ఈ విషయంపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనతో రైతులు సంతృప్తి చెందే పరిస్థితి లేదని, రైతులు తీవ్రమైన అసంతృప్తి, నిరాశ నెలకొన్నదన్నారు. తక్షణం ప్రభుత్వం స్పష్టమైన ప్రకటణ చేసి ఎలాంటి శరతులు లేకుండా కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ త్వరితగతిన పూర్తి చేయకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ందని ఆయన హెచ్చరించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పాలక ప్రతిపక్షాల ఆరోపణలు పత్యోరోపణలు, దూషనలకే ఎక్కువ సవయం వృదా అయిందని, ప్రజల సమస్యలపై చర్చ అంతంత మాత్రంగానే జరిగిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు తీరు మారాలని , అర్థవంతమైన చర్చలకు, శాసనసభ వేదికగా ఉండాలని, అప్పుడే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి సంబరాలు




**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని క్రిష్ణవేణి విద్యా సంస్థల అధినేత వట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన శ్రీకృష్ణుడి జన్మాష్టమిని పురస్కరించుకొని జన్మాష్టమి వేడుకలు క్రిష్ణవేణి టాలెంట్ పాఠశాల మామునూర్ బ్రాంచ్ టిఎస్ఎస్‌పి ఫోర్త్ బెటాలియన్ యందు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో చిన్నారుల కోలాటాలు ఉట్టిపండు నడుమ, శ్రీకృష్ణా, రాధ, గోపికల వేషాధారణ ఆద్యంతం అందరినీ ఎంతో అలరించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీ వట్నాల శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాలను తిలకించి చిన్నారులను అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ విజయసారథి, ఎ.ఓ. సురేందర్ డీన్ కళ్యాణ్ రామ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏజెనీలో డెంగ్యూ డేంజర్ బెల్స్

మొదటి పేజీ తరువాయి

ములుగు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు గూడేల్లో ఇండ్ల పరిసర ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో నీరు నిలువ ఉంటోంది. నీరు నిలిచి దోమలకు ఆవాసంగా ఉంటోంది. ఫ్రైడే డ్రైడే అనే ఆరోగ్యశాఖ నినాదాలు కార్యాలయాల గోడల దాటి బయటకు రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల పల్లెల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. దోమల బెడద ఎక్కువైంది. మబ్బులు ముసురుకుంటున్న వాతావరణంలో సీజనల్ వ్యాధులు విలయతాండవం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పల్లెలు జ్వరాల బారిన పడుతున్నాయి. వెంకటాపురం మండలం చిరుతపల్లి, రాచపల్లి, తిప్పాపురం గ్రామంలో ప్రజలు జ్వరాలతో బాధ పడుతున్నారు. తిప్పాపురం గ్రామంలో వర్షపునీరు నిలిచి చెత్తాచెదారం పేరుకుపోయింది. పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు దాడి చేస్తున్నాయి. టైఫాయిడ్, మలేరియా వ్యాదులతో అస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. వైద్యాధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని నప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఈ రెండు గ్రామాల పరిస్థితి కేవలం ఉదాహరణ మాత్రమే. జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజలు రోగాలబారిన కాయ కష్టం చేసుకున్న సొమ్మంతా ఆసుపత్రులకి ధారపోస్తున్నారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో జిల్లాలోని ఆస్పత్రుల్లో ఓపి సంఖ్య పెరుగుతోంది. వెంకటాపురం, వాజేడు ప్రభుత్వ అస్పత్రికి సీజనల్ వ్యాధుల చికిత్స కోసం వస్తున్న వారే ఎక్కువ జిల్లాలోని వివిధ పట్టణాల్లోని పీహెచ్‌సీలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఓపి సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే డెంగ్యూ, మలేరియా కేసులు నమోదయ్యాయి. ఇవి మరింత పెరిగే అవకాశం ఉంది. నప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి డెంగ్యూ వైరస్‌లో మార్పులు జరుగుతాయని, ఈసారి డెంగీ కేసులు కొంత ఆందోళన కలిగించే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచిస్తున్నారు.

**ఓపీ పెరుగుతుంది :**

సీజనల్ వ్యాధులతో జిల్లా ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. 10 రోజుల కిందటి వరకు రోజూ 800 నుంచి 1000 మంది వచ్చే వారు. ఇప్పుడు ఆ సంఖ్య 1400 వరకు పెరిగిందని అస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. వీరితో ఎక్కువ మంది తీవ్రమైన జ్వరం, డయేరియాతో బాధపడుతున్న వారే. వీరిలో కొందరు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. వీరితో ఎక్కువ మంది తీవ్రమైన జ్వరం, డయేరియాతో బాధ పడుతున్న వారే వీరిలో కొందరు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. మిగతావారు మందులు తీసుకొని ఇళ్లకు వెళ్లిపోతున్నారు.ఆసుపత్రి దూరం అని భావించే వారు తమ గ్రామ పరిధిలోకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వెళుతున్నారు. దీంతో ఆ ఆస్పత్రులకు కూడా రోగుల తాకిడి ఎక్కువగానే ఉంటోంది. ఇదే సమయంలో తమకు వచ్చింది సాధారణ జ్వరమా? లేక డెంగ్యూ జ్వరమా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**నామమాత్రంగా వైద్య శిబిరాలు :**

జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ స్థితి మీద ప్రజలు అవగాహన కల్పించాల్సి ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ పట్టించుకోవడం లేదు. సీజన్ ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలి. జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఇవేవి జరగడం లేదు. కేవలం సమీక్షలతో సరిపెడుతున్నారు. పీహెచ్సీలకు వెళ్లి రావడం మినహా గ్రామాల్లో పరిస్థితిని అంచనా వేయలేకపోతున్నారు. చాలా గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో పైపులు పగిలిపోయి తాగునీరు కలుషితమై డయేరియా ప్రబలుతోంది. ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయడం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నా వైదనయ ఆరోగ్య శాఖ అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్కడైనా డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు నమోదైనప్పుడు మానరతం హడావుడి చేసి తమ తప్పులేదని తప్పించుకునేందుకు ప్రయతత్నిసఉ్తన్నారు. ఈ విషయాన్ని కొందరు అధికారులు నర్మగర్భంగా ఒప్పుకకుంటున్నారు కూడా. దీనికి తోడు చాలా ఫీహెచ్సీల్లో వైద్యులు, సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చు.

**గ్రామాల్లో ఇదే పరిస్థితి :**

గూడేల్లో అసలే అంతంత మాత్రంగా ఉన్న పారిశుధ్యం వర్షాలకు మరింత దిగజారింది. తిప్పాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి సమయపాలన లోపంతో పారిశుద్ధ్యం పేరుకుపోయిందని పంచాయితీ ప్రజలు వాపోతున్నారు. చరవాణిలో పంచాయితీ పర్యవేక్షణ చేస్తూన్నారని ప్రజలు పేర్కొంటున్నారు. దీనితో పాటు అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. డ్రైనేజీలు లేవు. దీంతో వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి వీధులు కంపు కొడుతున్నాయి. గుంతలమయమైన రోడ్లలో మురుగునీరు నిలిచి మురికి కూపాలను తలపిస్తున్నాయి. మరోపక్క ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం నిండిపోయింది. వీటన్నిటి వలన్ల దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయితీల్లో చేస్తున్న పనులు శూన్యమనే చెప్పాలి. దోమల నివవారణ కోసం బీచింగ్ చలడం, ఫాగింగ్ వంటివి కూడా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మేజర్ పంచాయితీల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు తరిమికొట్టవచ్చు.

**ముందు జాగ్రత్తలు లేవు...**

ప్రతి సంవత్సరం సీజన్ మొదలు కాగానే వ్యాధులు సోకడం మామూలే. ఈ సంగతి వైద్యాధికారులకు తెలుసు. మామూలుగా ఆగస్టులో మొదలు కావాల్సిన సీజనల్ వ్యాధులు ఈ సారి వర్షాలు ముందుగా కురవడంతో జులైలోనే ప్రారంభమయ్యాయి. దీనికి తగ్గట్లు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు కనిపించడం లేదు. దీనివల్ల జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయి. వైరల్ జ్వరాలు, టైఫాయిడ్ జ్వరాల సంగతి చెప్పనక్కరలేదు. పిల్లలు,పెద్దలు అందరూ జ్వరాల భారిన పడుతున్నారు. జిల్లాలోని పట్టణాల్లోని చిన్న పిల్లలతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

**జ్వరాలతో అప్పుల పాలవుతున్న గిరిజనంపై పట్టింపేది...**

**ఉయిక శంకర్, తెలంగాణ ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు**



ఏజెన్సీలో విషజ్వరాలుఅధికం అవుతున్నాయి. ఆదివాసీలు వైద్యపరీక్షలు చేపించకోకుండానే బయట ప్రైవేటు వైద్యం చేపించుకుంటూ వేల రూపాయలు అప్పులు చేసి ఖర్చు పెడుతున్నారు. డెంగ్యూ, మలేరియా భారిన పడి అకాల మరణం చెందుతున్నారు. ప్రజల వద్దకే వైద్యం అనే నినాదంతో మారుమూల గిరిజన గ్రామాల్లోకి వెళ్లి సకాలంలో వైద్య సేవలు అందించాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు సరిపోక రోగులు కొన్ని సందర్భాల్లో కూర్చొని సెలైన్ బాటిల్ పెట్టుకుంటున్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలి అడ్మిట్ అయిన రోగులకు భోజనం, పాలు, రొట్టెలు అందివ్వాలి.

**అధిక మోతాదు యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్ వల్ల భవిష్యత్తుపై దుష్పరిణామాలు...**

**యుధిష్టర్ గౌడ్, వైద్యాధికారి**



వాతావరణంలో మార్పులు కారణంగా వైరల్ ఫీవర్స్ ఎక్కువ అవుతున్నాయి. ప్రతి రోజు 200 వందల మంది రోగులను ఓపి చూస్తున్నాము. వైద్య పరీక్షలు సకాలంలో చేస్తున్నాము. డెంగ్యూ మలేరియా కేసులు కూడా నమోదు అవుతున్నాయి. కొన్ని రకాల వైరస్‌ల కారణంగా జ్వరం వచ్చి తగ్గిన తర్వాత నొప్పులు ఉంటున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో, ఆర్.ఎం.పీల వద్ద ఎక్కువగా యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్ వాడితే భవిష్యత్‌లో అనేక దుష్పరిణామాలు ఎందురుకునే ప్రమాదం ఉంది. జ్వరాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ దావఖానాకు వచ్చి వైద్య పరీక్షలు చేపించుకొని నప్రజలు వైద్యం చేపించుకోవాలి.

# బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలి

## ఎంసిపిఐయు శిక్షణా తరగతులు ప్రారంభం

గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త




దేశంలో, రాష్ట్రంలో బహుజనులు అధికారంలోకి రావాలని, అప్పుడే పేద ప్రజలకు సంపద సమాన పంపిణీ జరుగుతుందని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గూడూరులో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారం లేకుంటే రాయితీలు బహుజనులకు రాజ్యాధికారం మాత్రం అగ్రవర్ణాలకు దక్కుతున్నదని, ఇది ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన పాలకులు స్పష్టం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా దేశంలోని బహుజనులంతా ఏకమై జనాభాలో మనమెంతమందిమో మనకంత వాటా అనే పిలుపులో భాగంగా వామపక్షాలు, కమ్యూనిస్టులు ఆ దిశగా ముందుకు నడుస్తున్నారన్నారు. సుమారు ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర్య భారత దేశ జనాభాలో అధికశాతం ప్రజలు రేషన్ దుకాణాల ద్వారా వచ్చే బియ్యం కోసం ఎదురు చూస్తుండడం దౌర్భాగ్యమన్నారు. పాలకులు కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తున్నారని ఆరోపించారు. సమసమాజ స్థాపన నిర్మాణం కోసం పార్టీ సభ్యులు ప్రజలను చైతన్యవంతం చేసి బహుజనులకు రాజ్యాధికారం కొరకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఈసం రామయ్య, జిల్లా కార్యదర్శులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, గుండగాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, వేల్పుల వెంకన్న, మారం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో దాశరథి జయంతి

కేసముద్రం, ఆగస్టు 24, ప్రభాతవార్త



తెలంగాణ కవి దాశరథి రంగాచార్య శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం కేసముద్రంలోని శ్రీవివేకవర్ధిని పాఠశాలలో ఆయన జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజలపై జరిగిన దౌర్జన్యాలు, వెట్టి చాకిరీ తదితర అమానవీయ సంఘటనలకు వ్యతిరేకంగా తన రచనలు చేసిన ధీరుడుగా దాశరది ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రాణాంతక కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్

పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త



ప్రాణాంతకమైన కోనో కార్పస్ చెట్లను తొలగించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్ల ద్వారా వీచే గాలి వలన చర్మ, శ్వాస కోశవ్యాధులు సంబవిస్తున్నట్లు శాస్త్రవేత్తలు వైద్యులు సూచించారని, 10 రకాల చెట్లు తాగే నీటిని ఒక కోనో కార్పస్ చెట్టు తాగుతుందన్నారు. ఇతర ప్రాంతాల్లో కోనో కార్పస్ చెట్లు ప్రాణాంతకమని తక్షణమే తొలగిస్తున్నా పరకాల పట్టణంలో పాలక వర్గం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పరకాల పట్టణంలో, డివైడర్లలో పోలీస్‌స్టేషన్ వద్ద, హన్మకొండ రోడ్డు, పాఠశాలల వద్ద ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో చిన్న పిల్లల, మహిళలు, పెద్దల వరకు ఉదయాన్నే నాలుగు గంటలకు మంచి గాలిని పీల్చుకుంటూ ఆరోగ్యంగానికి ఎటువంటి చేదు రోగాలు రాకుండా జంగిల్ చేస్తుంటారు. మరికొందరు పిల్లలు కరాటే నేర్చుకోవడానికి ఉదయాన్నే బయటకు వస్తుంటారన్నారు. కోనోకాన్పస్ ముక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పొడి వల్ల అలర్జీ శ్వాస కోశ అస్తమా సమస్యలు వస్తాయి. పర్యావరణ వ్యవస్థలో ఈ మొక్కతో ఎలాంటి ఉపయోగం లేకపోగా... అనేక దుష్ప్రభావాలకు మాత్రం కలుగజేస్తుందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త



పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబవాసి పసునూరి రాధమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో పలువురు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందజేసారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, కన్నబోయిన వెంకన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు

కేసముద్రం, ఆగస్టు 24, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని లాల్ బహదూర్ స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈనెల 26న ఈ పర్వదినం ఉండగా ఆరోజు ప్రభుత్వ సెలవు కావడంతో పాఠశాలలో రెండు రోజుల ముందే కృష్ణాష్టమి వేడుకలు జరిపారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఆనందోత్సాహాలు, కేరింతల మధ్య నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. శ్రీకృష్ణుడి జీవితం నుండి విద్యార్థులు విలువైన పాఠాలు గ్రహించాలని ఆ పాఠశాల హెచ్‌ఎం జోగు డాంగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. కృష్ణుడి పుట్టిన రోజున కృష్ణాష్టమి, గోకులాష్టమి పేర్లతో ఈ వేడుకలు జరుపుకుంటామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత, శాంత, కల్పన, స్పందన, జ్యోతి, సౌమ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## గుంజేడు దేవాలయ ఇంచార్జీగా ఈవో శేషగిరి

కొత్తగూడ ఆగస్టు 24 ప్రభాతవార్త

గుంజేడు ఆదివాసీ దేత శ్రీములమ్మ దేవాలయం ఇంచార్జీగా ఈవో శేషగిరి రావును శనివారం భాద్యతలు చేపట్టారని జిల్లా ఇన్స్‌పేక్టర్ కవిత తెలిపారు.అలా గే భుక్తులు అధికంగా హిందులే రావడంతో భక్తుల మేరకు ఇక్కడ హలాల్ చేయడం నిశేదించడం జరుగుతుందని తెలిపారు.వెంకట్ రెడ్డి,బట్టు వెంకన్న,పూజారులు పాల్గొన్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త



మండలంలోని కోబల్‌తండాకు చెందిన పలువురు శనివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లిన వీరు ఆ పార్టీలోకి చేరగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, ఎలాంటి అపోహాలకు పోకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా మండలంలో సిఎంఆర్‌ఎఫ్ మంజూరైన లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేసారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రతినిధులు వెంకటేశ్వర్లు, శ్రీపాల్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్‌తండాలో ఫ్రైడే డ్రైడే

గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త



మండలంలోని శ్రీ హనుమాన్‌తండా గ్రామంలో అయోధ్యాపురం పిహెచ్‌సి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరంతో పాటు ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని ప్రతి ఇంటికి వెళ్లి వాడుకలో లేని పాత కూలర్లు, కొబ్బరి చిప్పలు, మట్టి పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని తొలిగించి వాటిని నిర్వీర్యం చేయాలని ఆయా కుటుంబాల వారికి అవగాహన కలిగించారు. అనంతరం ఇంటింటికి దోమల మందు స్ప్రే చేయించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అంతకు ముందు తండాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో 21 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపణి చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరస్వామి, పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున, నరేష్, ఎస్‌యుఓ గోపిచంద్, సూపర్‌వైజర్లు గణేష్, అరుణ, పిహెచ్‌ఎన్ మేరి, హెచ్‌ఇఓ లోక్యనాయక్, హెచ్‌ఎలు సర్దార్‌బాబు, లాలు, ఎఎన్‌ఎంలు కవిత, పుష్పలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బామ్‌సెఫ్ క్లస్టర్ సమావేశం విజయవంతం చేయాలి

గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఈనెల 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బిఎఎంసిఇఎఫ్(బామ్‌సెఫ్) రాష్ట్ర క్లస్టర్ సమావేశాన్ని జయప్రదం చేయాలని గూడూరుకు చెందిన ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. భారతీయ సంవిధాన్, సగౌరవం, సంరక్షణ, సమృద్ధి నినాదంతో దేశవ్యాప్తంగా బామ్‌సెఫ్ ఆధ్వర్యంలో మహా జన చైతన్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే మహబూబాబాద్‌లో కూడా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బహుజనుల సామాజిక కలయికల ద్వారా మాత్రమే భారత రాజ్యాంగాన్ని రక్షించుకోగలుగుతామని అన్నారు. మహబూబాబాద్‌లోని గంగ పుత్ర భవన్‌లో జరిగే ఈ క్లస్టర్ సమావేశానికి మేధావులు, సామాజికవేత్తలు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

# ప్రైవేటు వైద్యులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు ప్రభుత్వ విధివిధానాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, వైద్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టన రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలు తెలుగు, ఇంగ్లీష్ భాషలలో వైద్య సేవలకు వసూలు చేయు ధరల పట్టిక, వైద్య సిబ్బంది వివరాలు, టెస్టుల వివరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల నిర్ధారణ పరీక్షలు కేవలం రక్తపరీక్షలు, ర్యాపిడన టెస్ట్ ద్వారా కాకుండా జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టీ హబ్‌లో ఎలిశా టెస్ట్ ద్వారా నిర్ధారణ చేయాలని తెలిపారు. ప్రభుత్వం డెంగీ కేసులల్లో తప్పుడు నివేదికలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని కచ్చితంగా డెంగీ నిర్ధారణ జరిగితే స్థానిక పంచాయతీ, మున్సిపాల్, వైద్యాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ, కమ్యూనిటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధి వ్యాప్తి జరుగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ వైద్యులు ప్రయివేటు ఆసుపత్రులను తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీలో వైద్య సేవల ధరల పట్టిక, చికిత్స పొందిన వ్యక్తుల కేసు షీట్ లను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాదికారి డాక్టర్ మధుసూదన్, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, డిక్షనరీల పంపిణీ

*చిట్యాల, ఆగష్టు 24, ప్రభాతవార్త*



సిరిపెరల్స్, జువెలరీ హనుమకొండ వారి సౌజన్యంతో శానం శివ పుట్టినరోజు సందర్బంగా దంపతులు ఉమా శివలలు పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ డిక్షనరీలను శనివారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,అలాగే తిరుమలాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, డిక్షనరీలను, ప్లేట్లు, వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. సివిల్ ఆస్పత్రి రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. సిరిపెరల్స్, జువెలరీ హైదరాబాద్, కరీంనగర్, హనుమకొండలలో నాణ్యమైన బంగారాన్ని, బంగారు వస్తువులనుప కస్టమర్లకు అందిస్తూ, గ్రామీణ పాఠశాలలోని విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. గతంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో రూ. లక్ష విలువచేసే వస్తువులను బహుకరించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బాధ్యులు పేర్కొన్నారు. అతని పుట్టినరోజుత పాటు తన సోదరుడు సత్యం, చంద్రకళ దంపతులకు కుమారుడు త్రిశూల్ పుట్టినరోజులను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ ఎండి శాఖాన్, మాజీ ఎంపీటీసి కట్కూరి పద్మ నరేందర్, హెచ్ఎంలు రఘుపతి, దేవేందర్ రెడ్డ, డాక్టరన అఖిల, ఉపాధ్యాయులు బుర్రసదయ్య, నీలిమ రెడ్డి, శ్రీనివాస్, మొగిలి, సదయ్య, తోట శ్రీకాంత్, ఆకుల రాజు, తోట నిరంజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరోజన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిట్స్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో గల బాలాజీ ఇంటిగ్రేటేడ్ టీచింగ్ స్కూల్ నందు ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులకు చిన్నారులకు శ్రీకృష్ణ మరియ గోపికల వేషదారణలో వచ్చి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి గురించి వివరిస్తూ తల్లిదండ్రులు చిన్నారులను శ్రీకృష్ణ మరియు గోపికల వేషధారణలో పంపించడం అభినందనీయమని తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## త్వరలో అందుబాటులోకి టేకుమట్ల-రాఘవరెడ్డిపేట వంతెన

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త*



త్వరలోనే టేకుమట్ల-రాఘవరెడ్డిపేట గ్రామల మధ్య చలివాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే తొంభూ శాతం నిర్మాణ పనులను పూర్తి చేసుకున్న వంతెన పనులను పూర్తి చేసుకున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లడుతూ...2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని టేకుమట్ల-రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై ఉన్న వంతెన పిల్లర్లు కూలిన విషయం తెలిసిందే. అట్టి బ్రిడ్జి పిల్లర్ల నిర్మాణ పనులను రూ. 4.70 కోట్లతో చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ సమయంలోనే వంతెన నిర్మాణంను పూర్తి చేసి, వాగవతలి తొమ్మిది గ్రామాలకు రాకపోకల సౌలభ్యం చేస్తున్న సదరు గుత్తేదారుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టేకుమట్ల మండల పార్టీ అధ్యక్షుడగితోపాటు పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## సిఐటీయు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**-సీఎంపిఎఫ్ చిట్టిలో ఇచ్చి ఆన్లైన్లో తప్పులు సరిచేయాలి**

*కోల్‌బెల్ట్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటీయు ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ సంతకాల సేకరణ చేయడం జరిగిందని సిఐటీయు నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ కార్మికుల జీవితంలో ఆపుకుంటున్న సీఎంపిఎఫ్ చిట్టీల ఆన్లైన్ చేస్తున్నామన్న పేరుతో గత రెండు సంవత్సరాలుగా ఇవ్వకుండా ఆలస్యం చేసున్న తీరు సరికాదని వెంటనే సీఎం చీటీలను కార్మికులకు ఇచ్చి ఆన్లైన్లో చాలామంది కార్మికులకు తప్పులు ఉన్నాయని చేయాలన్నారు. ఆన్లైన్ గురించి కార్మికులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గెలిచిన సంఘంకు గుర్తింపు పత్రం తీసుకొని స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తద్వారా లేదంటే అన్ని సంఘాలను యాజమాన్యం అధికారికంగా సమావేశాలకు పిలిచి దీర్ఘకాలిక సమస్యలైన సొంతింటి కల కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అలవెన్స్‌లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఏరియా హాస్పిటల్ మరియ సెకండ్ షిఫ్ట్‌లో కేటీకే 5 ఇంకులైన్ డిపార్ట్మెంట్ మైన్స్‌లో మీద సంతకాలు చేపియ్యడం జరిగినది. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఉమా, సిఐటియు ఏరియా ఇంచార్జ్ కంపెనీ రాజయ్య, కేటికే ఫైవ్ఇంక్‌లైన్ ఏసుబాబు శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త
కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ఆదర్శలో అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

*కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో శనివారం నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషదారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకుట్టుకున్నాయి. చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే అంటు వ్యాధులకు దూరం

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక**

*కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల టిటియుఆర్‌జేసి బాయ్స్ హాస్టల్ కాటారంలో ఈరోజు ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంను నిర్వహించారు. పిల్లలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, జ్వర పరీక్షలు కూడా నిర్వహించారు. బాలురకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంటగదిని కూడా ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వండిన పదార్థాల మీద ఎల్లప్పుడూ మూతలు ఉంచుకోవాలని, భోజన పదార్థాలలో ఈగలు, దోమలు వాలిన పదార్థాలు పెట్టరాదని, ఎప్పటికప్పుడు వేడిగా వండిన భోజన పదార్థాలను పిల్లలకు పెట్టాలని తెలియజేశారు. శానిటేషన్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేయాలని తెలియజేశారు. ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ టీ సమ్మయ్య, హాస్టల్ ప్రిన్సిపాల్ రాజేందర్, వార్డెన్, ఆశాలు లత, స్వరూప రాణి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డీగ్రీ ప్రవేశాల గడువును ఆగస్టు 31 వరకు పొడిగించారని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరన రమణారావు ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బిఏ బీకాం బీఎస్సీ ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆగస్టు 31వ లోపు ట్యూషన్ ఫీజ్ చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 6301486140 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

# ఓరుగల్లులో 26న శ్రీకృష్ణజన్మదిన వేడుకలు

**-అంగరంగ వైభవంగా జరగనున్న వేడుకల నిర్వహణ**

**-కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల రాక**

**-విజయవంతం చేయాలని కుడా మాజీ చైర్మన్ పిలుపు**

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

యాదవ కులదైవమైన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని వేద బంకేట్ హాల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేడుకలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను



ఆవిష్కరించారు ఈ నెల 26న హనుమకొండలోని డి-కన్వేన్షన్ హాల్‌లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గొల్ల కురుమ సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగుతాయన్నారు. ప్రపంచమంతా శ్రీకృష్ణ మార్గాన్ని అనుసరిస్తున్నారి, శ్రీకృష్ణ పరమాత్ముడు అందరికీ దేవుడు అయితే యాదవులకు కుల దైవమని ఆయన పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి డీఎన్ఏ ఒక్కటే యాదవుల డీఎన్ఏ ఒక్కటే అన్నారు. వరంగల్ వేదికగా శ్రీకృష్ణ భక్తి మార్గాన్ని మా యాదవ కులబంధువులలో పెంపొందించడానికి ఈ వేడుకలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ వేడుకలకు కేంద్రమంత్రి, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ విప్, రాజ్యసభ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వ విప్, రాజ్య సభ్యులు స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, మాజీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారన్నారు యాదవ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుత్తురు రవియాదవ్, సిద్దిరాజ్‌యాదవ్, కెంచ కుమారస్వామియాదవ్, బండి పర్వతాలుయాదవ్, బూరం ప్రశాంత్‌యాదవ్, ఉడుత తిరుపతి, బండి పర్వతాలుయాదవ్, బూరం ప్రశాంత్‌యాదవ్, ఉడుత తిరుపతియాదవ్, బోయిన బిక్షపతియాదవ్, బుట్టి శ్యామ్‌యాదవ్, కత్తుల సహదేవ్, బండి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యుద్ఘాత బాధితుడికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే రేవూరి

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం నందనాయక్‌తండా గ్రామానికి చెందిన బాదావత్ ఈశ్వర్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయపడగా విద్యుత్ శాఖ నుండి మంజూరైన రూ.3లక్షల 60వేల రూపాయల చెక్కును శనివారం హనుమకొండ భవాని నగర్‌లోని తన నివాసంలో బాధితునికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అందించారు. ఈశ్వర్ కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామనని అన్నారు.

## ముసాయిదా నూతన రెవిన్యూ చట్టంపై చర్చ

*హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



ప్రజలు, రైతులకు ప్రయోజనకారిగా ఉండే విధంగా ఆర్ఓఆర్ ముసాయిదా చట్టాన్ని తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి తీసుకున్న కొత్త ఆర్ఓఆర్ చట్టం భవిష్యతరాలకు ఉపయోగపడనుందన్నారు. శనివారం కలెక్టర్ డా.సత్య శారదా అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, నుపుణులతో ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై చర్చ కార్యక్రమం నిర్వహించారు.

## కనువిందు చేసిన కన్నయ్య జన్మదిన వేడుకలు

*పర్వతగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త*

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థినీ విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేశాధారణలతో పాటలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులకు భారతీయుల యొక్క పండగలు వాటి విశిష్టతలను తెలపడం కొరకే ప్రతి సంవత్సరం పాఠశాలలో వివిధ రకాలైన వేడుకలను నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ అన్నారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**-విశ్వజనిత ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో....**

మండల కేంద్రంలోని విశ్వజనిత ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో 40మంది విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక వేశాధారణలతో అరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థానిక ముఖ్య నాయకుల కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలల తరువాత మొదటి సారి సమావేశం నిర్వహించుకుంటున్నామని, అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధికారం కోసం, నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరి రానున్న రోజుల్లో సముచిత స్థానాలు ప్రభుత్వ పరమైనవి, పార్టీ పరమైనవి కల్పిస్తానని అన్నారు. ప్రజలు మనకు అనితర బాధ్యతలు ఇచ్చిన తరుణంలో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. అందరికీ ఒకేసారి పదవులు రాకపోయినా ఎవరు అధైర్య పడవద్దని పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు బాధ్యతలు కల్పిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో దేశంలోనే ఎక్కువ రోజులు పార్టీ అధ్యక్షుడిగా కొనసాగానని, ఇప్పుడు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అదిష్టానానికి తెలియజేశానని పేర్కొన్నా రు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన తప్పిదాలను డివిజన్ వారిగా నివేదికలు తయారు చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, సయ్యద్, విజయశ్రీ, రజాలి, ఏనుగంటి రాములు, మాజీ కార్పొరేటర్లు బుద్ద జగన్, దేవరకొండ విజయలక్ష్మీ, సురేందర్, బోడ డిన్న, నాగరాజు, అశోక్, రావుల సదానందం, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, పెరుమాండ్ల రామకృష్ణ, డివిజన్ వార్డు అధ్యక్షులు యువజన సంఘాల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## షైన్‌లో అలరించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :*



శ్రీ మహావిష్ణువు బ్రహ్మండాన్ని ఉద్ధరించడానికి హిందూ ఇతిహాసాలతో ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడు జన్మదినం. కలియుగంలో కల్మషాన్ని హరించి పుణ్యాలను ప్రసాదించే పర్వదినం, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో బాలబాలికలు వేషధారణలతో అల్లారుముద్దుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా షైన్ విద్యాసంస్థల అధిపతి శ్రీ మూగల కుమార్ యాదవ్ రాధాకృష్ణుల గొప్పతనాన్ని కొనియాడారు. ఆదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కవితారాణి పిల్లలతో మమేకమై కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## కేయూ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :*



2024 జూన్, జులై నెలలోజరిగిన కేయూ దూరవిద్య డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం పరీక్షల ఫలితాలను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి శనివారం విడుదల చేశారు. బీఏ 3వ సం.ఫలితాలలో 59.31శాతం ఉత్తీర్ణత, బీబీఏ 3వ సం. ఫలితాలలో వందశాతం, బీకాం 3వ సం. ఫలితాలలో 26.25శాతం, బీఎస్సీ 3వ సం.ఫలితాలలో 8.57శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి తెలిపారు. కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డా.ఎ.నరేందర్, డా.బి.నాగరాజు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

**- బయోటెక్నాలజీ కెమిస్ట్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల..:**

కేయూ బయోటెక్నాలజీ, కెమిస్ట్రి (5సం.) కోర్స్ బ్యాక్‌లాగ్ ఎక్స్ విద్యార్థులు రెండవ సెమిస్టర్‌పరీక్షల టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.బిఎస్.ఎల్.సౌజన్య శనివారం విడుదల చేశారు. మొదటి పేపర్ ఈనెల 27వ తేదీ, రెండవ పేపర్ 28న, 3వ పేపర్ 29న, నాల్గవ పేపర్ 31న, ఐదవ పేపర్ సెప్టెంబరు 2వ తేదీన, ఆరవ పేపర్ 4వ తేదీన, 7వ పేపర్ 6వతేదీన ప్రతీరోజు మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విశ్వవిద్యాలయ కెమిస్ట్రి విభాగంలో జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం వృత్తినైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి సఫల్ స్కీంలో ఎంట్రెప్రెనెర్షిప్ అవేర్నెస్ కార్యక్రమం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్.జ్యోతి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సరిగా వినియోగించుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలుగా కావచ్చన్నారు. డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులందరికి ఉద్యోగాలు లభించకపోవచ్చు. ఈకార్యక్రమం ద్వారా వృత్తినైపుణ్య అవగాహన పెంపొందించుకొని మీ భవిష్యత్తును బాగుచేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ కోఆర్డినేటర్ రెహమాన్, రిసోర్స్ పర్సన్ పూర్ణ శశికాంత్, డా.ఎల్లయ్య, విద్యార్థుల ప్రతినిధి గైక్వాడ్ నగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన బిఆర్ఎస్ నాయకులే రోడ్డెక్కారు



రుణమాఫీ లో అందరికీ సమన్యాయం
ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల వరకు
రుణమాఫీ తప్పకుండా జరుగుతుంది.
బిఆర్ఎస్ పార్టీ అనవసర రాద్ధాంతం మానుకోవాలి
తెలంగాణ రాష్ట్రంలో వారి మాటలు ఎవరు నమ్మరు

**వెంకటాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో వెంకటాపూర్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా కాంగ్రేస్ ప్రభుత్వం చేపట్టిన 2 లక్షల రుణమాఫీని చేస్తుండగా, ఇప్పటికే 2 దఫాలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం, మళ్లీ మిగతా రుణమాఫీ కానీ కుటుంబాలకు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. 2 లక్షల వరకు రుణమాఫీ కానీ వారు కూడా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్‌ను కూడా కలిసి సమస్యలు చెప్పుకునే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారని తెలిపారు. కానీ ఇప్పుడు రుణమాఫీ అయిన బిఆర్ఎస్ నాయకులే రోడ్డు ఎక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. కానీ మీరు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రభుత్వం ప్రజలకు నమ్మకం ఉన్నదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షలు రుణమాఫీ జరుగని రైతులు 4 లక్షల 20 వేల పైన ఉన్నారని తెలిపారు. వారికి కూడా ఖచ్చితంగా రుణమాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకుల తప్పుడు మాటలు నమ్మవద్దని, ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని, అందిరికీ సమన్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, పిన్నిరెడ్డి రాజిరెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు దొంతరవేని కుమార్ నాయకులు కాశిడి శ్రీనివాస్, కట్టెకోల్ల వెంకటేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ బుర్ర సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జంగిలి రవి, ఎండీన షకీల్, చెన్నోజు శ్రీనివాస్, కొండ తిరుపతి, పదిరే మాధవరెడ్డి, పెరట్ల సత్యం, విజయ బాబు, భీంరావు, కూన దీపక్, అన్నబోయిన రాజు, బుస్స సాంబయ్య, శ్రీనివాస్, ఇటికాల భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కొంత మందికే రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి
పాసుపుస్తకాలు లేకుండా రుణమాఫీ చేయాలి
బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ
నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** కొంతమందికి రుణమాఫీ చేసి అందరికీ చేసినం అని రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను మోసం చేస్తుందని భూక్య జంపన్న నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ రైతులకు రుణాలను రెండు లక్షల వరకు మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీని షరతులు లేకుండా ప్రతి ఒక్కరికీ అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేయాలని, అదే సమయంలో పట్టాదార్ పాసు బుక్ లేకపోయిన పహాణీ నకల్ ఆధారంగా రుణాలను ఇచ్చారని ఆయప తెలిపారు. కానీ ప్రభుత్వ వీరిని విస్మరించడం వలన నిజమైన చాలా మంది రైతులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రీషెడ్యూల్ పేరుతో మాఫీ చేయక పోవడం వల్ల ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రీ షెడ్యూల్ రుణాలను కూడా మాఫీ చేయాలని, రబీ సీజన్ మొదలు కాగానే పంట పెట్టుబడి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ రైతుల ఖాతాల్లో రైతుబందు వేసి, రైతులు ఎటాంటి ఇబ్బందులు పడకుండా ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని భూక్య జంపన్న నాయక్ కోరారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు నాయకులు గుండారపు రాజు గంగపుత్ర, రాజేందర్ ముదిరాజ్, శ్రీను రెడ్డి, నాగార్జున, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా బాలగోకులం



చిన్నారుల ప్రదర్శన అద్భుతం
ములుగు ఆర్టీవో మహ్మద్ సిరాజ్
సౌండ్ సిస్టం అంజేసిన
సన్‌రైజ్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** శ్రీకృష్ణామి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో బాలగోకులం ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు రోడ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ మహ్మద్ సిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని, కులమతాలక తీతంగా పండుగలు జరుపుకోవడం భారత్ లోనే చూస్తుంటామన్నారు. భారత రాజ్యాంగం ఎన్నో విలువలను కూడగట్టుకుందని తెలిపారు. చిన్నారులు గోపికలు, చిన్ని కృష్ణల వేషాధారణ లో అలరించారని, వారిని తయారు చేయించిన గురువులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలగోకులంలో పాల్గొన్న పాఠశాలలకు శివాజీ చిత్రపటాలను మెమోంటోలుగా అందజేశారు. రాష్ట్రీయ సేవికా సమితి ప్రతినిధి వాంకుడోతు జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచే మంచి నడవడిక అలవాటు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు నూనె భిక్షపతి పులిహోరా పొట్లాలు అందజేశారు. అదేవిధంగా సన్‌రైజ్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు, సౌండ్ సిస్టం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోహార్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ. జావిద్, బ్రహ్మణి స్కూల్ కరస్పాండెంట్ కర్ర రాజేందర్ రెడ్డి, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కోటి రెడ్డి, సెయింట్ ఆంథోనీస్ స్కూల్ కరస్పాండెంట్ కవిత, బిట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కొలగాని రజనీకాంత్, గిరిగాని కవిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, సాధన స్కూల్ కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రతినిధి కృష్ణ, అరవింద పాఠశాల కరస్పాండెంట్ అక్కల సతీష్, భవాని స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస రావులతో పాటు ధర్మజాగరణ ఉత్సవ సమతి సభ్యులు రవిరెడ్డి, రామగిరి శ్రీనివాస్, మంద మహేష్, రాయంచు నాగరాజు, సుమన్, శ్రీతన్, నవనీత్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై వెంకటేశ్వర్లు



**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంట ిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు మరియు మాక్ పోలింగ్ ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ములుగు ఎస్ఐ సిహెచ్. వెంకటేశ్వర్ రావు హాజరై కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారి గోపికలకు, కృష్ణులకు వారిని చక్కగా తీర్చిదిద్దిన టీచర్స్‌కు, నిర్వ హించిన పాఠశాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉన్నతమైన సమాజానికి ఓటు ప్రధాన ఆయుధమని సూచించారు. నేటి కార్యక్రమాలకు సభాధ్యత వహించిన ప్రిన్సిపాల్ కొలగాని రజినీకాంత్ మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై శ్రీ మహావిష్ణువు కృష్ణావతారం ఎత్తాడని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యా సంస్థల అధినేత డా. ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సోషల్ టీచర్ రతన్ సింగ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటు వేసి సభ్యత్వ నమోదు చేసుకోవాలి

మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్
ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి

**వెంకటాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలో వెంకటాపూర్ యువజన కాంగ్రేస్ మండల అధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ యూత్ ఎన్నికల సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల యూత్ అధ్యక్షులు సభ్యత్వం మరియు ఎన్నికల విధానాన్ని వెంకటాపూర్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుండి విచ్చేసిన యువజన నాయకులకు సభ్యత్వం మరియు ఓటింగ్ వేసే విధానం గురించి తెలియజేశారు. ములుగు నియోజకవర్గంలోనే వెంకటాపూర్ మండలం అత్యధిక మెజార్టీ చూపించే విధంగా ములుగు జిల్లాకు మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు ములుగు ఇల్లా యూత్ అధ్యక్ష అభ్యర్థిగా ఇస్సార్‌ఖాన్, ములుగు నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థిగా మారం సుమన్ రెడ్డి, వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షుడిగా కట్టెకోళ్ల వెంకటేశ్ లకు మీ అమూల్యమైన ఓటు వేసి సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. వివిధ గ్రామాల యువజన నాయకులు మండల్ నుండి కానీ జిల్లా నుండి ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసిన వారికి మంత్రివర్యులు డా. సీతక్క మరియు రాష్ట్ర యూత్ అధ్యక్షుడితో సన్మానంతో పాటు పారితోషికం మంచి గుర్తింపు ఇస్తారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ములుగు జిల్లా యూత్ నాయకులు రేవంత్ యాదవ్, ప్రజ్వల్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పవన్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల





యువజన నాయకులు శ్యాం, రాకేష్, రమేష్, అభిరాము, మనోజ్, దీపక్, అనిల్, మహేందర్, గణేష్, రాజు, అరవింద్, పవన్, మెంబర్షిప్ సభ్యులు, యువజన కాంగ్రేస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం

*గోవిందరావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండల కేంద్రం లో బొడ్రాయి ఏడవ వార్షికోత్సవాన్ని పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు, పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పూజలు ఘనంగా నిర్వహించారు. వేదపండితలు శివవర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య బొడ్రాయి గ్రామ దేవతల, ఏడవ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి, గ్రామ దేవతలకు, పోచమ్మ ఆలయంలో, పసుపు కుంకుమలతో పూల మాలలు వేసి నూతన వస్త్రధారణ చేసి కొబ్బరికాయలు కొట్టి, ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు, సామూహిక విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు. బొడ్రాయి గ్రామ దేవతలను దర్శించుకున్న ప్రజలు పాడిపంటలు, గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా వేద పండితులు బొడ్రాయి, కుంకుమార్చన విశిష్టతను వివరించారు. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వెంకటకృష్ణ, మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురవడంతో,



పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తుంగతుర్తి యుగేందర్, ఆలూరి శ్రీనివాసరావు, కనతల బుజ్జి, తుమ్మల రామకృష్ణ, జంపాల చంద్రశేఖర్, జంపాల సత్యనారాయణ, కందుల కటయ్య, నాగేందర్, కొమ్మూరు శివరాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# బాబా ఆలయంలో ఛోరి

### హుండీ ఎత్తుకెళ్లిన దొంగలు



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** స్థానిక సాయిబాబా ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగలు ఆలయ ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి హుండీని ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ ఆలయంలో బాబాకు పూజలు నిర్వహించేందుకు రాగా, ఆలయ ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఉండటంతో వెంటనే ఈ విషయాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్‌కు తెలియజేశారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఎస్ఐ తాజుద్ధీన్ ఆధ్వర్యంలో ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం ఆలయ పరిసర ప్రాంతమైన జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పగులగొట్టి ఉన్న హుండీని గమనించడం జరిగింది. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ పుటేజిల ఆధారంగా దొంగలను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కమలాపురంలో తిథి భోజనం

### విధ్యార్ధులకు విందు భోజనం

### జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**మంగపేట ఆగస్టు24, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న తిథి భోజనం కార్యక్రమాన్ని శనివారం మంగపేట మండలంలోని కమలాపురం జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో యలవర్తి పూర్ణచందర్‌రావు-తేజస్వినీ సహాకారంతో తిథి భోజనాన్ని స్కూల్ హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ కమలాపురం స్కూల్‌లో మొట్ట మొదటి సారిగా ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనంధంగా ఉందని ప్రభుత్వ పాఠశాలకు సమాజానికి మధ్య సత్సంబందాలు నెలకొల్పే విధంగా అదే విధంగా విధ్యార్ధులకు పోషక ఆహారం అందించే విధంగా ఈకార్యక్రమం ఉందని ఈకార్యక్రమానికి ముందుకు వచ్చిన పూర్ణచందర్-తేజస్వీనీని అభినందించారు. వారి దంపతులను శాలువాతో స్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మొట్ట మొదటి సారిగా జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో తన స్నేహితుడు తిధి భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అతని బాబాయ్ శ్రీనివాసరావు, అక్క బావ మానస, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ అనిత, జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్, ఎంపీపీ హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ప్రసాద్, సునీత, లావణ్య, రమేష్, నాగలక్ష్మీ, నరేష్, నర్సింహారావు, రాజేశ్వరావు, నాగమ్మ, మౌలాలి గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# సీఎం, మంత్రుల చిత్ర పటానికి పాలాభిషేకం

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 24, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ, స్త్రీ,శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చిత్ర పటాలకు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్‌రెడ్డి రూ. 2 లక్షల రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మిగతా కారణాలతో రుణమాఫీ కాని రైతులకు కూడా త్వరలో రుణమాపీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# న్యాయ పోరాటం మహిళకు సంఘీభావం

*భీమదేవరపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త :*





ముల్కనూర్‌లో భర్త కోసం న్యాయ పోరాటం చేస్తున్న మహిళకు మహిళలు దళిత సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం రోజున జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య న్యాయపోరాటం చేస్తున్న మహిళలను సంప్రదించి అనంతరం వారు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి భర్త ఆచూకీ కోసం న్యాయ పోరాటం చేస్తున్న మహిళకు స్థానిక ప్రజలు మహిళలు అండగా ఉండి నిందితుడిని అతని కుటుంబ సభ్యులు తప్పించుకుని తిరుగుతున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. దళిత సంఘం నాయకులు మహిళా సంఘం నాయకులు సంఘీభావం తెలుపుతూ న్యాయపోరాటం చేస్తున్న మహిళకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి, మాడుగుల అంబాల చక్రం, పని చిరంజీవి, మాడుగుల పోచయ్య మాడుగుల రాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఈసి విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం,ఆగస్టు24ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణపురం లోని ఈసి విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘణంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడి వేషదారణతో ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర్‌చారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో వైద్య శిభిరం

*భీమదేవరపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త :*



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో హోమియోపతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శనివారం రోజున ముల్కనూర్ ముదిరాజ్ కాలనీలో హోమియో పతి వైద్య బృందం నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ సరిత మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తలపై వ్యాధిగ్రస్తులకు పరి శీలించి వ్యాధులకు తగ్గట్టుగా వేదికస్తులకు మందులు అందజేశామని ఈ వైద్య శిబిరంలో మధుమేహం రక్తపోటు మోకాళ్లనొప్పులు, కీళ్లనొప్పులు, నడుము నొప్పి, అజీర్తి, కడుపు నొప్పి వివిధ వ్యాధులపై వ్యాధిగ్రస్తులకు చికిత్సకు సంబంధించి మందులు అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎస్. రమేష్, పుతిలి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

**హసన్ పర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** జగద్గురువు అయినటువంటి శ్రీకృష్ణ పరమాత్మ ముందస్తు జన్మదిన వేడుకలను గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తిలోని సెంట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. జగద్గురు శ్రీకృష్ణుడు చూపినటువంటి సన్మార్గంలో ప్రయాణిస్తూ, ప్రతి ఒక్కరూ ధర్మ మార్గాన్ని పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను ఎంత చక్కగా తీర్చిదిద్దిన వారి తల్లిదండ్రులను, పాఠశాల ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ముఖ్యంగా కిండర్ గార్డెన్ ఉపాధ్యాయులైన సునీత, రాధిక, హారిక, విజిత, లాస్య, ప్రత్యూష, విజయ రాణిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంజి బద్రీ నారాయణరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, వెలుగటి కల్పనా రెడ్డి, ఎలక రాజు సదానందంలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

*వాజేడు, ఆగస్టు 24, ప్రభాతవార్త:*

అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని శనివారం వాజేడు పోలీసులు పట్టుకున్నారు. వాజేడు ఎస్ఐ -2 ఇమానియల్ మండపాక వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న కార్ నెంబర్ టిఎస్ 03ఇబి3600 టాటా జెస్ట్ ను పట్టుకొని విచారించగా, అక్రమంగా మద్యం తరలిస్తున్న విషయాన్ని గుర్తించారు. ఏటూర్‌నాగారం వైపు నుండి మండపాక వైపుగా ఎక్సైజ్ పోలీసుల కన్ను కప్పి పారిపోతుండగా వాజేడు పోలీసులకు చిక్కారు. మద్యం విలువ రూ. 82674 ఉంటుందని దీనికి ఎటువంటి అనుమతి లేకపోవడంతో పట్టుకోవడం జరిగిందని వాజేడు ఎస్ఐ హరీశ్ తెలిపారు. మద్యాన్ని తరలిస్తున్న కార్‌ను సీజ్ చేసి, మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి ఎగ్గడి తేజాపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పనులు నాణ్యతతో చేపట్టాలి



అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

రఘునాథపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల పునఃనిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి, ఫతేషాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పునః నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, కేంద్రంలోని కిచెన్ ఏరియా, ఫ్లోరింగ్, గోడలపై బొమ్మల పెయింటింగ్, ప్రహరీగోడ, తాగునీరు, టాయిలెట్స్, తదితర వంటి పనులను వేగవంతం చేసి సకాలంలోపూర్తిచేయాలని ఆదేశించారు. పూర్వప్రాథమిక విద్యను బలోపేతం చేసి బాల్యదశలోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా ఒత్తిడిలేని విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట డీడబ్ల్యుఓ జయంతి, పీఆర్‌ఏఈ శ్రీనివాసరావు, సీడీపీవో ఫ్లోరెన్స్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన



గోవిందరావుపేట,ప్రభాతవార్త:



వార్త

అధికారుల కళ్ళకి గంతలు

అధికారుల కళ్ళకి గంతలు.. అని పతాకశీర్షికన వార్త దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారుల స్పందించారు. ఇకనైనా అధికారులు మేల్కొనరా అంటూ నరపజల చురకలకు నిర్లక్ష్యం వీడారు. ప్రమాదాలకు నిలయంగా మారిన 163వ జాతీయ రహదారిపై గుంటల మరమ్మత్తుకు ముందుకు కదిలారు. పసర పరిసర ప్రాంతాల్లో భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతిన్న ప్రాంతాన్ని జెసిబితో తొలగించి ఆ స్థానంలో నూతనంగా బీటీ వేసి రహదారి మరమ్మత్తులు చేస్తున్నారు. గతంలో రహదారి నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించినందువలనే రహదారిపై గుంటలు పడుతున్నాయన్న ప్రజల ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి ఇప్పుడైనా నాణ్యత ప్రమాణాలు పాటించి రహదారిపై గుంటలు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## 27న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరన మాట్లాడుతూ...ఈనెల 27వ తేదిన సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఘనపురం మండలం కోటగుళ్ళు గణపేశ్వరాలయానికి వస్తున్నారని తెలిపారు. పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లుపై అధికారులకు దివానిర్దేశం చేశారు. అధికారులు వారికి కేటాయించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి దేవాలయ పరిసరాలు పరిశుభ్రం చేయాలని డిపిఓకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రహదారుల్లో గుంతలు లేకుండా మరమ్మత్తులు నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బందికి పాసుల జారీ చేస్తామని పాసుల లేకపోతే అనుమతించరని, ప్రతి ఒక్కరు వి.ఐ.పి ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..**

అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఉంటుందని విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా పాసులు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణరావు, జడ్పీసీఈవో విజయలక్ష్మి, సిపిఓ శామ్యూల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, డిఎస్పీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జన సమర్థ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జన సమర్థ ప్రదేశాలల్లో తప్పక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్, మెడికల్ కాలేజీతో పాటు పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సీసీ కెమెరాలతో నేరాల అదుపుతో పాటు, నేరస్తులను గుర్తించేందుకు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇల్లు, ఆఫీసు, ముఖ్య కార్యాలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇలా చేయడం ద్వారా భద్రతా, నిఘా పెంచుకోవచ్చని ఎస్పీ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలు భాగస్వామ్యం అవసరమని ఎస్పీ పేర్కొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్



జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :

విద్యార్థులకు సంబంధించి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సి.విక్రమ్ సూచించారు. శనివారం జనగామ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శామీర్‌పేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థలకు సంబంధించిన చట్టాలపట్ల వారికి అవగాహన కల్పించారు. అందులో భాగంగా ముఖ్యంగా ర్యాగింగ్ యాక్టు, మోటారువెహికిల్ యాక్టు గురించి వివరించారు. అనంతరం స్కూల్ ఆవరణను, విద్యార్థులకుఅందించే భోజనశాలను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి, స్కూల్ కోఆర్డినేటర్ టి.సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తక్షణమే వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హన్మకొండ జిల్లా బూరో– ప్రభాతవార్త:

వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయ సమావేశ మందిరంలో కుడా(కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు పలు శాఖ అధికారులతో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాలు నిర్వహించడం జరిగి సూచనలు అందించామని తెలిపారు. గతంలో ఉన 2041 మాస్టర్ ప్లాన్‌ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదించాలని సూచించారు. ఇందుకు



అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికైనా కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్వి దాన కిషోర్, అశ్విని కమీషనర్ కూడా వైస్ చైర్మన్ గౌతమ్ సీడీఎంప హరిచందన, రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి అజిత్‌రెడ్డి, కూడా సీడీపీవో కాన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జానపద ఉద్యమ కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి

తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా

హన్మకొండజిల్లా బ్యూరో– ప్రభాతవార్త:

జానపద ఉద్యమ కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జానపద వృత్తి కళాకారులకు ప్రభుత్వం వెంటనే ఆరోగ్య గుర్తింపు కార్డులు ఇవ్వాలని అదేవిధంగా కళను ప్రోత్సహించే దిశగా జానపద కళాకారులతో అవార్డులు ప్రకటించాలని, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని, అంతరించిపోతున్న జానపద కళల్ని, సాహిత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. జానపద పౌరాణిక యాక్షగానం ఒగ్గు కథ కోలాటం ఒగ్గుడోలు చిరుతల భజన గుసాడి మధుర ఆదివాసి గిరిజన సాంసకృృతులను కాపాడుకోవాలని పాశ్చతిగా పోకడలలో మన సంస్కృతిని బ్రతికించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కేతరాజు ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు కన్నము లక్ష్మీనారాయణ, ఆరెల్లి రవి, అనుమకొండ జిల్లా కార్యదర్శి కొట్టెపాక రవి, అధ్యక్షులు గడ్డం రాజన్ను, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ బత్తుల సుప్రియ, అముడాల సుమలత, రెంటాల శ్యాం, పల్లె రమ, బెరపాక




అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి

**కళాశాల ఛైర్మన్ నరేందర్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**గడ్డం నాగార్జున ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి**




**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** వరంగల్ నగరంలో అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఫ్‌డిఎస్) ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గడ్డం నాగార్జున హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరం 22వ డివిజన్ కొత్తవాడలో గల ఇటీవల నూతన బ్రాంచ్‌గా ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలకు రాష్ట్ర విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అకాడమీ పేరుతో ఏసీ జూనియర్ కళాశాల పేరు మీద అధిక మొత్తంలో అడ్మిషన్ రుసుము తీసుకోవడంతో పాటు అధిక ఫీజులను వసూళ్లు చేస్తూనే ఎటువంటి అనుమతులు పొందకుండా జూనియర్ కళాశాలను నడిపిస్తున్న యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వర్ధన్నపేటలో ఉన్నటువంటి ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాల అనుమతుల కోడ్‌ను ఉపయోగించి ఇక్కడ పర్మిషన్ ఉందని చెప్పి తల్లిదండ్రులను విద్యార్థులను ప్రభుత్వాన్ని నమ్మించి మోసం చేసి అడ్మిషన్లు తీసుకొని నడిపిస్తున్నారని ఈ విధంగా తల్లి దండ్రులను మోసం చేస్తున్నటువంటి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత జూన్ 22 తేదీన కూడా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటి నుండి స్థానిక డిఐఈఓకు కూడా మెమోరాడం ఇవ్వడం జరిగింది కానీ డీఐఈఓ తక్షణమే స్పందించి ఎంక్వయిరీ చేయాల్సి న అవసరం ఉంది కానీ ఆ కళాశాల యజమాన్యంతో లోపాయి ఖారీ ఒప్పందాలు కుదుర్చుకొని విచ్చలవిడిగా అడ్మిషన్లు తీసుకొని అక్రమంగా జూనియర్ కళాశాల నడిపించే విధంగా స్థానిక వరంగల్ డీఐఈఓ గారి సహకారంతోనే ఇది నడుస్తుందని చెప్పి చెప్పగానే చెప్పినట్లుగా అర్థమవుతుంది కాబట్టి తక్షణమే ఆ అల్ఫోర్స్ జూనియర్ కళాశాలను సీజ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి డిఐఈఓ పై కూడా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేని యెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా విద్యాశాఖకు ముందస్తు హెచ్చరిక జారీ చేచేస్తున్నామనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు వస్కుల భరత్ రాష్ట్ర కోశాధికాంరి పోతిటంటి కాశి వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా అడ్డగుడి సతీష్



**ఐనవోలు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా అడ్డగుడి సతీష్ ఎన్నికయ్యారు. శనివారం మండలంలోని ఉడుతగూడెం గ్రామ సమీపంలో ఉన్న రిసార్ట్‌లో ఆర్యవైశ్య మహాసభ శ్రావణామాసం సామూహిక వనభోజన కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి వంగవీటి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మండల ఆర్యవైశ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అడ్డగుడి సతీష్, కార్యదర్శిగా పబ్బతి సత్యనారాయణ, కోశాధికారిగా ఎన్నంపల్లి ఈశ్వర్‌చంద్రలను ఎన్నుకున్నారు. మండల వ్యాప్తంగా 200 పైచిలుకు ఆర్యవైశ్య సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో దుబ్బ శ్రీనివాస్, దొడ్డ మోహన్‌రావు, శ్రీనివాస్‌గుప్తా, తాటికొండ కృష్ణమూర్తి, న్యాయవాది పాలడుగు కృష్ణమూర్తి, సంఘం అధ్యక్షులు మునేందర్, వేములవాడ సత్ర అధ్యక్షులు పవన్‌కుమార్, విద్యుత్ శాఖ ఏఈ గుండా సత్యనారాయణ, ఏఈ ఇమ్మడి ఆంజనేయులు, పబ్బతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా అవరోధాల నియంత్రణకు జనరేటర్, సంపు ఏర్పాటు

**నగర మేయర్ గుండు సుధారాణి**

**నీటటి సరఫరాలో విద్యుత్తు అవాంతరాలు లేకుండా చర్యలు**

**వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌లో సంపు పునరుద్ధరించాలని ఆదేశం**

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్‌లోని రాంపూర్ అండర్ రైల్వేగేట్ ప్రాంతాలలో నీటి సరఫరా అవరోధాల నియంత్రణకు జనరేటర్, సంపు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పరిధి 56వ డివిజన్ పరిధిలోగల వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌తో పాటు ధర్మసాగర్ నుండి అండర్ రైల్వే గేట్ మంరియు రాంపూర్ ప్రాంతాలకు నీరు అందిందే 60 ఎం.ఎల్.డి. పైపు లైన్‌కు గల సంపును మేయర్ భట్టుపల్లి, అమ్మవారి పేట నరపాంతాల్లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి నీరు అందించే ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైప్ లైన్ వాల్వ్‌ను పరిశీలించడం జరిగిందని, నీటటి సరఫరా కొనసాగే సమయంలో కరెంట్ సరఫరాలో అంతరాయం వల్ల నీటి సరఫరా దీర్ఘ కాలం నిలిచిపోతుందని, ఇట్టి సమస్యను అధిగమించడానికి ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్‌లో ప్రత్యేకంగా జనరేటర్‌ను ఏరానపటు చేయాలనని, ఇట్టి పైపు లైన్ పరిధిలోకి రాంపూర్ ప్రాంతం కూడా వస్తుందని, ఈ ప్రాంతం ఎత్తుగా ఉండడం వల్ల (నీటి సరఫరా లెవల్స్ అందకపోవడం వల్ల) రాంపూర్ 800కే ఎల్ ట్యాంక్ వద్ద సంపు ఏరానపటు చేసి అట్టి నీటిని మోటారన్ల ద్వారా ఈ ఎస్ఎల్ ఆర్‌లలోకి పంపి నీటి సరఫరా చేయడం ద్వారా అండర్ రైల్వే గేట్ ప్రాంతాలతో పాటు రాంపూర్ వాసులకు అందరికి ఇబ్బంది లేకుండా సమాంతరంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులకు సూచించారు. వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌లో పర్యటించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ శాఖ గతంలో ఈ ఫిల్టర్ బెడ్ యందు మిషన్ భగీరథ పనులు నిర్వహించే క్రమంలో ఉనన సంప్‌కు కనెక్షన్ ఇవ్వక నిరుపయోగంగా ఉన్నదని, ఆ సంప్‌కు వెంటనే స్లాబ్ నిర్మించి మోటార్ ఏర్పాటు చేసి ఉపయోగంలోకి తేవడం ద్వారా ఖాజీపేట, గోపాల్‌పూర్ ప్రాంతాల్లోన్ల నీటటి సరఫరా మెరుగు పడుతుందని మేయర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, డిఈలు సంతోష్, సారంగం, రాజకుమార్ ఏఈలు మోజామిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**ఐనవోలు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలంరించా రు. పాఠశాల ఆవరణంలో ఉట్టికొట్టే కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు వివరించారు. అనంతరం విజేతలుగా నిలిచిన పిల్లలకు ప్రధానోపాధ్యాయుల ప్రతాప్ రత్నకుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యమ్రంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ నవీన్, సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఏఈ విధుల నుండి తొలగింపు

**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా తాడ్వాయి ట్రాన్స్ కో ఏఈ వేణు కుమార్‌ను శుక్రవారం సాయంత్రం విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు భూపాలపల్లి, ములుగు ఎస్.ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఈ మేడారం జాతరల సమయంలో చేసిన అక్రమాలపై ట్రాన్స్‌కో జిల్లా అధికార యంత్రాంగం విచారణ ప్రారంభించింది. ములుగు, భూపాలపల్లి జిల్లాల ఎస్ఈ మల్సూర్ నాయక్, డీఈ పులుసం నాగేశ్వర్ రావులు విచారణ నిమిత్తం అందుకు సంబంధించిన రికార్డులను శుక్రవారం తీసుకొని పరిశీలించారు. 2018, 2020 సంవ్స తరంలో అప్పటి ఎస్.ఈ నరేష్ పనిచేసిన కాలంలో తాడ్వాయి ఏఈ పెద్ద మొత్తంలో మేడారం జాతర లో సుమారు రూ. 5 కోట్ల 20 లక్షలు విలువ చేసే 10 వర్క్ ఆర్డర్‌లు, ఇనీషియల్ అకౌంట్స్ క్లోజ్ చేయలేదు. ఇతని వ్యవహారం గమనించిన ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎస్.ఈ మల్సూర్ నాయక్ 2022 మేడారం జాతర పనులను ఏడీఈ ములుగు తో తర్వాత 2024 జాతర పనులను కన్‌స్ట్రక్షన్ డీఈ తో పనులు చేయించి వర్క్ ఆర్డర్‌లు క్లోజ్ చేసినట్లు తెలిసింది. అప్పటి నుండి జాతర లో చేపట్టిన విద్యుత్ పనులకు సంబంధించిన మెటీరియల్ అకౌంట్స్ క్లోజ్ చేయక తాడ్వాయి ఏఈ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు శనివారం ఎస్ఈ మూల్సూర్ నాయక్, డీఈ నాగేశ్వర్ రావులు మేడారం జాతర పనుల్లో ఏఈ మెటీరియల్ విషయంలో చేసిన అక్రమాలపై ఒక్కొక్కటి లోతుగా విచారణ చేస్తున్నారు. జాతర సమయంలో మంజూరైన పనుల్లో హన్మకొండ స్టోర్ రూం నుండి ఎంత మెటీరియల్ డ్రా చేశారు. డ్రా చేసిన మెటీరియల్‌ను కాంట్రాక్టర్‌కు అప్పగించారా ? లేదా ? మేడారంలో వాడిన మెటీరియల్‌ను మొత్తం వినియోగించారా లేక ఏమైన బ్యాలెన్స్ ఉందా అనే కోణంలో ఎస్.ఈ, డీఈలు విచారణ చేస్తున్నారు. బాధ్యులైన ఏఈ నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో అతనికి ఎస్.ఈ ఆదేశం మేరకు ములుగు డీఈ 19 మెమోలు జారీ చేశారు. అయినా వాటికి స్పందించక విధుల్లో తన బాధ్యతను విస్మరించి వర్క్ ఆర్డర్‌లు క్లోజ్ చేయక తన ఇష్టానుసారం వ్యవహరించారు. ఇనీషియల్ అకౌంట్‌లు, వర్క్ ఆర్డర్‌ల విషయంలో ఎప్పటికప్పుడు మెమోలు ఇస్తూ అప్రమత్తం చేసినప్పటికీ వారి ఆదేశాలను ఏఈ ఖాతరు చేయలేదు. 2018, 2020 జాతరల్లో ఏ ఒక్క జాతరకు సంబంధించిన వర్క్ ఆర్డర్ కాని, ఇనీషియల్ అకౌంట్స్ కాని క్లోజ్ చేయకపోవడం ట్రాన్స్ కో ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారింది. వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయాలని ఆదేశించిన ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోలేదు. సదరు ఏఈ తాను ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని ఎస్ఈని, డీఈలను సెంటి మెంట్ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు తెలిసింది. దీనితో ఈ సమాచారం వార్త కు ఉప్పందడంతో వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీనితో స్పందించిన ములుగు, భూపాలపల్లి ఏఈ మల్సూర్ నాయక్, డీఈ పులుసం నాగేశ్వర్ రావులు రెండు రోజులుగా విచారణ చేపడుతున్నారు. తాడ్వాయి ఏఈ మేడారం జాతర సమయాల్లో ఎక్కడెక్కడ ఏం చేశారు ? అనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నారు. ములుగు డిఈ కార్యాలయంలో అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలిస్తున్నారు. మేడారం కు వెళ్లి ఏఈ, కాంట్రాక్టర్ చేసిన పనులను పరిశీలించడంతో పాటు మెటీరియల్ ఎక్కడెక్కడ ఉందనేది విచారణ జరుపుతున్నారు.

**ఏఈపై శాఖా పరమైన చర్యలు తప్పవు...**

**ఎస్ఈ మల్సూర్ నాయక్**

మేడారం మినీ జాతరలు, మేయిన్ జాతరల్లో విధులు నిర్వర్తించిన విద్యుత్ ఏఈపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్ఈ మల్కూర్ నాయక్, డీఈ పులుసం నాగేశ్వర్ రావులు పేర్కొన్నారు. అందులో భాగంగానే అతడిని విధుల నుంచి లొలగించి విచారణ చేపట్టారు. ఆయన వ్యవహారంపై ఎస్.ఈ, డీఈలు సీరీయస్‌గా ఉన్నారు అందులో భాగంగానే శుక్రవారం ప్రైమరీ విచారణ జరిపి విధుల నండి తొలగించారు. మేడారం జాతర సమయంలో డ్రా చేసిన మెటీరియల్‌ను తిరిగి స్టోర్‌కు అప్పగించక నిర్లక్ష్యంగా ఉండటం ఒక ఎత్తైతే, కనీసం ఇనీషియల్ అకౌంట్స్ క్లోజ్ చేయకపోవడం మరో ఎత్తుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఏఈ అక్రమాలపై లోతుగా విచారణ జరుపుతున్నారు. విచారణలో నిజానిజాలు తేలితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్.ఈ మల్సూర్ నాయక్ ప్రభాతవార్తకు తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య సేవలు మరువలేనివి

**-డీపీఆర్వో కలవల శ్రీనివాసరావు**

*జనగామ టౌన్, ఆగష్టు 24 ప్రభాతవార్త :*



పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య సమాచార శాఖకు అందించిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) కలవల శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా సమీకృత అధికారుల భవన సముదాయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య దంపతులకు స్వాగతం పలికి జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కలవల శ్రీనివాసరావు మాట్లాడుతూ రవాణా సౌకర్యాలు సరిగాలేని రోజుల్లోనే మారుమూల ప్రాంతాల్లో తమ చిందు యక్షగానం కళారూపాలతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లడం, అర్థమయ్యే తీరులో వివరించడం, అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయడంలో సమనమయ్య పాత్ర ఎనలేనిదన్నారు. సమ్మయ్యకు అవార్డు ఇవ్వడం శాఖకు గుర్తింపు ఇచ్చినట్లయ్యి ందన్నారు. అలాగే వారి కళారూపం చిందు యక్షగానంకు ఆదరణ కూడా లభించిందని, సమ్మయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులను సన్మానించు కోవడం తమశాఖ బాధ్యత అని తెలియచేశారు. శాఖ సిబ్బంది సంపత్, రేణుక, లక్ష్మీనారాయణ, కొమురమ్మ, నరేష్, దివ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీపతిపల్లికి కొండా దంపతులు

**- మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూష మనోజ్‌రెడ్డి**

*చిల్పూర్, ఆగష్టు 24 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లికి నేడు (ఆదివారం) విష్ణు దుర్గామాత ఆలయానికి మొక్కులు చెల్లించడానికిగాను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ - మురళీధర్‌రావు దంపతులు వస్తున్నట్లు శ్రీపతిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, విష్ణు దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ కేశిరెడ్డి ప్రత్యూష మనోజ్‌రెడ్డి శనివారం తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు విష్ణు దుర్గామాత ఆలయానికి మంత్రి కొండాసురేఖ-మురళీధర్‌రావు దంపతులు విచ్చేస్తున్న శుభసందర్భంగా గ్రామస్తులు, పార్టీలకతీతంగా ప్రజలు, అభిమానులు హాజరు కావాలని, అదేవిధంగా విష్ణుదుర్గామాత అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని తెలియచేశారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

*చిల్పూరు, ఆగష్టు 24 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు రాంపూర్ గ్రామ వాస్తవ్యులు ముత్యం నాగభూషణం-స్వరూప, చెన్నూరి రవీందర్-మాలిని అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ మాజీ చైర్మన్ శాశ్వత ధాత పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*దేవరుప్పుల, ఆగష్టు 24 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కృష్ణుడి విగ్రహం వద్ద ప్రత్యేకపూజలు చేశారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు కేరింతలతో ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు, కృష్ణ, ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*బచ్చన్నపేట, ఆగష్టు 24 ప్రభాతవార్త :*




బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల మొండికుంట స్టేజీవద్దగల బిషప్ తుమ్మబాల హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు, శ్లోక పఠన, మ్యూజికల్ చైర్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం రె.ఫాదర్ వై.బాల శ్రీకృష్ణుని జన్మ విశిష్టతను, గీతా సారాంశమును విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యానిలయంలో కృష్ణాష్టమి వేడుకలు

*పాలకుర్తి, ఆగష్టు 24 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండలకేంద్రంలో ప్రగతి విద్యానిలయం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కృష్ణుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు కేరింతలతో ఉట్లుకొట్టారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*నల్లబెల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త*

యువజన కాంగ్రెస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామ నివాసి పురుషోత్తమ సురేష్ రశ్వితల రిసెప్షన్‌కు శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ స్థానిక మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, నర్సంపేట డివిజన్, ఆయా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రతీ షాపుయజమాని సీసీటీవి కెమెరాలను అమర్చాలి

**-ఎస్ఐ సృజన్‌కుమార్**

*దేవరుప్పుల, ఆగష్టు 24 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో ఉన్న వ్యాపార సంస్థల నిర్వాహకులు దొంగతనాల నియంత్రణకు గాను ప్రతీ షాపువారు సీసీటీవి కెమెరాలను అమర్చుకోవాలని ఎస్ఐ సృజన్‌కుమార్ సూచించారు. ఈసందర్భంగా ఎస్ఐ వ్యాపరస్తులతో మాట్లాడుతూ మండలంలో రాత్రిళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, అందులో భాగంగా బట్టల షాపులు, జ్యుయలరీ, ఫర్టిలైజర్, మెడికల్, ఫంక్షన్‌హాల్స్ ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల బయట రోడ్డు కనిపించే విధంగా సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునని తెలిపారు. దుకాణాల ముందు సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చుకోవాలని మీ భద్రత, దుకాణాలకు వచ్చే వినియోగదారుల భద్రత చాలా ముఖ్యమని తెలిపారు. అందుకోసం సీసీటీవీ కెమెరాలను వారం రోజుల్లో అమర్చుకోవాలని పలు దుకాణాల యజమానులకు నోటీసులు అందచేశారు. పోలీసు సిబ్బంది యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృత విప్లవానికి గద్దర్ అన్నపాట ఊపిరి

**ఏడాదియాది సభలో ప్రొ.కాసీం బైరి నరేష్**

*పాలకుర్తి, ఆగష్టు 24 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో బహుజన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ యాది సభను శనివారం నిర్వహించారు. ఈసభకు బహుజన కలాల ఐక్యవేదిక అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైరి నరేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాకవి గద్దర్ సాంస్కృతిక విప్లవం ద్వారా బహుజన రాజ్యం స్థాపించేందుకు కృషి చేశారన్నారు. స్వేచ్ఛ స్వాతంత్రాల కొరకు పాటంటే ప్రజల పాట అని పాటలతో ప్రజల హృధయాలను గెల్చుకున్నారని తెలిపారు. నేటి పాటలు ప్రజల సమస్యలను కదిలించే విధంగా లేవన్నారు. గద్దర్ విలువలతో కూడిన జీవనం అందించుటకు ఒక పాఠశాలలో కూడా స్థాపించారని తెలిపారు. ఉస్మానియా యూనివర్శిటీ ప్రొ.ఖాసీం మాట్లాడుతూ నవ సమాజం నిర్మాణం కోసం యువత ముందుండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జీవహింస లేని సబ్బండ కులాల సమానత్వం కొరకు కృషిచేస్తున్న బౌద్ధమతం వైపు జనం అధికసంఖ్యలో వెళ్లారని గుర్తుచేశారు. గుమ్మడిరాజుల సాంబయ్యమాట్లాడుతూ ప్రజాకవి, యుద్ధనౌక గద్దర్ యాదిసభ పాలకుర్తిలోజరపడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పాలకుర్తి మండలంలోని పెద్దచెరువును రిజర్వాయర్‌గా మారుస్తామని గత ప్రభుత్వం చెరువుకు గండిపెట్టి గత ఐదేళ్లుగా రైతులను ఇబ్బంది పాలుచేశారని, అట్టి రిజర్వాయర్ పూర్తయ్యేవరకు పోరాటం సాగిస్తామన్నారు. ఇందుకోసం సమావేశంలో తీర్మానం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మామిండ్ల రమేష్‌రాజా, మార్గం లక్ష్మీనారాయణ, చక్రాల రఘు, పోలాస సోమయ్య, గుగ్గిళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

సొంత గ్రామం అమీనాబాద్‌లోని మోడల్ పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడు ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. అమీనాబాద్ మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే శనివారం సందర్శించారు. పరిసర ప్రాంతాలు తరగతి గదులు, హాస్టల్ గదులు వంటి వాటిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పాఠశాలను నిర్మించామన్నారు. నేటికి పాటశాల ఇలానే ఉండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అథ్యాధునికి సౌకర్యాలతో తగిన వసతులు కల్పిస్తామన్నారు.



అలాగే రూపాయలు 30లక్షల వ్యవయంతో హాస్టల్లో నిర్మిస్తామన్నారు. పాఠశాల ఆవరణ ఇలా ఉండడం గదు కాగా పాఠశాల పరిసర ప్రాంతాలు చూసి ఎమ్మెల్యే విస్మయం వ్యక్తం చేశారు. మనం పరిశుభ్రతగా ఉంటే సరిపోదని పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాల ప్రాంతమంతా శుభ్రంగా ఉండాలని తద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాగా ఉపాధ్యాయుల పనితీరును బట్టి విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, మొగిళి వెంకట్‌రెడ్డి, యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బూసిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారుపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు లావుడియా శివ, గద్దె వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షులు బండారుపల్లి దేసింగిరావు, అరకట్ల నరిసింహరావు, దొరకచర్ల అఖిల్‌రెడ్డి, కొయ్య చిన్నమ్మాలయి, గద్దె వెంకటమహాలక్ష్మి, బానోతు జీవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ(అటానమస్) కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ మును పురస్కరించుకొని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవము సందర్భంగా ఢిల్లీలో ఇస్రో శాస్త్రవేత్తలు అధికారులు ఏర్పాటు చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథిగా పాల్గొన్న విద్యార్థులు పాల్గొన్న ఉత్సవ కార్యక్రమాలను ప్రసంగాలను, వర్చువల్ క్లాస్‌రూమ్‌లో ఎల్‌సిడి ప్రొజెక్టర్ ద్వారా కళాశాల విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ వీక్షించారు. ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ చంద్రయాన్-3 ఎంతో మంది శాస్త్రవేత్తలు అధికారులు, ప్రొఫెసర్లు, పరిశోధనలు, విద్యార్థుల నిద్రలేమి రాత్రులు శ్రమ, పట్టుదల, చిత్తశుద్ధి మేదస్సు ఉంది. ల్యాండర్, చంద్రునిపైన సురక్షితంగా దిగిన తర్వాత సమస్త ఇస్రో అధికారుల్లో వెల్లివిరిసిన సంతోషం వెనుక ఎంతో కృషి ఉంది. దీనిని విద్యార్థులు స్పూర్తిగా తీసుకొని పట్టుదలతో డిగ్రీ విద్యను పూర్తి చేసుకొని, ఉన్నత చదువులు చదివి సమాజ సేవలో దేశ ప్రతిష్టను పెంచడంలో పాలు పంచుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలన్నారు. అకాడమ్ కోఆర్డినేటర్-డా.కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎఙ్జామినేషన్స్, ఎస్.కమలాకర్, ఎమ్ఎమ్‌కే. రహిముద్దీన్, డా.రాం బాబు, డా.ఎమ్.సోమయ్య, డా.జె.రాజీరు, ఎస్.రజిత, ఆర్. రుద్రాణి, డా.డి.సంధ్య, డా.బి.గాయత్రి, డా.వి.పూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సుమంగళి పంక్షన్‌హాల్లో తోకల కుమారస్వామి కుమారుడు అజయ్-నవనీతల వివాహ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావులు మహిపాల్‌రెడ్డి, బొమ్మరబోయిన రమేషన, జిల్లా ఎన్ఎస్‌యూఐ(డబ్ల్యూ) ప్రెసిడెంట్ బోద శ్రీకాంత్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, ఎస్‌కే షబ్బీర్, చల్ల పాపిరెడ్డి, ఎండి అన్వర్, తాళ్లపెల్లి చెన్నకేశవులు, తాళ్లపెల్లి భాస్కర్, ఎండి అఫ్జల్, ముద్రబోయిన శ్రీకాంత్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో నర్సంపేట-4వ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలుగా నిర్వహిస్తున్నాము అని దీనిని సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. 30 నెలల నుండి 36 నెలల పిల్లల నర్సరీలో, 36 నెలల నుంఇ 48 నెలల వరకు ఎల్‌కేజీలో, 48 నెలల నుండి 60 నెలల వరకు యూకేజీగా విద్యను అందిస్తామని తెలిపారు. పిల్లల, సామాజిక, సాంఘీక భాషాభివృద్ధి, భావోద్వేగాభివృద్ధి, మేధో వికాసం పెంపొందించుటకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈసీసీఈ డే సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు మోతె ఇంద్రసేనారెడ్డి, టీచర్ జంతువులు, బిల్డింగ్ బ్లాక్స్, కిచెన్ సెట్, కలర్ రింగ్స్ అమ్మాయి, అబ్బాయి బొమ్మలు, బహూకరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాభో, అంనగ్వాడీ టీచర్స్ నల్ల భారతి, ఎండి.గౌసియా, ఆయా సునీత, తల్లులు చార్ల మౌనిక, సుమలత, తహరీమ్,ఉషా, కౌసర్, సుజిత, మానస జాటోతు మౌనిక, జాటోతు అరుణ, వసుమతి, అనూష, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోకపోతే బిఆర్ఎస్ నాయకులకు గుణపాఠం తప్పదు

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతన్నలకు రెండు లక్షల రునమాఫీ అమలు జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు పనికట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్ విమర్శించారు. నేడు నర్సంపేట పట్టణంలో రెండు లక్షల రుణమాఫీ జరగలేదంటూ బిఆర్ఎస్ నాయకులు దొంగచాటున వేసిన వాల్ పోస్టర్లను ఆగ్రహంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దండెం రతన్‌కుమార్ చించి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తూ ప్రజల్లో అబాసు పాలు అవుతున్నారని, నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకున్ని నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ కానీ



రైతన్నల జాబితాను జిల్లా కలెక్టర్‌కు అందించాలని, రైతు రుణమాఫీ జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకుడు రైతులను రెచ్చగొట్టే రోడ్లను ఎక్కిస్తే తన ఉనికి నిలబడుతుందని తాపత్రయ పడుతున్నాడని దుయ్యబట్టారు. పది సంవత్సరాల కాలంలో రైతు ఋుణమాఫీ, రైతుబందు పేరిట కోట్లాది రూపాయలను పక్కదాని పట్టించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు ప్రజలకు సమాధానం చెప్పలేక సిగ్గుతో తలదించుకొని రైతన్నతలను తప్పుదారి పటిస్టున్నారని, రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కానీ రైతులకు అండగా నిలబడుతూ అవగాహన కల్పించి, వ్యవసాయ అధికారులను కలిసే విధంగా ప్రోత్సహించి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రెండు లక్షల రైతు రుణమాఫీని అందరికి అందించడంలో భాగస్వామి అయి బిఆరెస్ నాయకులు తన నిజాయితీని నిరూపించుకోవాలని, గత ప్రభుత్వంలగా రుణమాఫీ పత్రికా ప్రకటనలకే పరిమితం చేయకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్‌ను, ప్రభుత్వ అధికారులను వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించే విధంగా కూడా అవకాశాన్ని కల్పించిందనే సత్యాన్ని పక్కదాని పట్టిస్తూ అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మానుకోవాలని లేకపోతే రైతుల చేతిలో గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. నర్సంపేట పట్టణంలో రెగచ్చగొట్టే, చిల్లర రాజకీయాలు, పత్రికా ఫోజులు మానుకోకపోతే ప్రత్యక్ష గుణపాఠం చెప్తామని పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త



నెక్కొండ మండలం చిన్నకోర్పోల్ గ్రామ కున్సోత్ తండాకు చెందిన కున్సోత్ కేలి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కున్సోతు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో సవరణల కోసం అవకాశం

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఓటర్ల జాబితాలో సవరణల కోసం ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టరన మాట్లాడుతూ ఈ నెల 20వ తేది నుంచి అక్టోబర్ 29 నాడు సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆరోజు నుండి నవంబర్ 28 వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు జనవరి 1, 2025 అర్హత తేది అని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను జనవరి 6, 2025 నాడు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్‌వోలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డి.టిలు అబ్బాస్, ఇమామ్, ఆర్ఐ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కేంబ్రిడ్జిలో అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

**-చూపరులను ఆకట్టుకున్న విద్యార్థుల వేషాధారణలు**

*కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని న్యూ కేంబ్రిడ్జి పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు గోపిక, కృష్ణుడు వేషాధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులచే ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ..సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. కురుక్షేత్రాన్ని నడిపించిన శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలు అందరినీ ఆకట్టుకున్నట్లు తెలిపారు. పురాణ అవతార పురుషుడు, భూమి మీద కారణ జన్ముడిగా జన్మించి, ద్వాపర యుగంలో మంచికీ మంచి, చెడుకు చెడు చిలిపి చేష్టలతో కొంటె ఆగడాలను గోపికమ్మలను ఆనంద డోలికల్లో సంబ్రహ్మాశ్చర్యాలకు గురి చేసి ధర్మం వైపు దారులు చూపిన మార్గదర్శకుడు శ్రీకృష్ణుడని తెలిపారు. కార్యక్రమంలో న్యూ కేంబ్రిడ్జి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## కోతుల గుంపు భీబత్సం : వృద్దుడిపై దాడి

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడులో నివాసం ఉంటున్న దుబాసి లక్ష్మీరాజం(70) అనే వృద్ధుడిపై కోతుల గుంపు పడి కుడి కాటును గాయపరిచాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..సాయంత్రం వేళ ఇంటి ముందున్న బావి వద్ద స్నానం చేసి ఇంట్లోకి వెళ్లే క్రమంలో ఉన్నట్టుండి ఒకేసారి కోతుల గుంపు అతనిపై పడి దాడి చేశాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే అతన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పట్టణంలో కోతులు, క్కుల బెడద ఎక్కువైందని, మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఎమ్మెల్యే ఆదేశించిన కోతులు, కుక్కల జోలికి మున్సిపల్ అధికారులు వెళ్లడం లేదని పట్టణంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పాఠశాలల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*గణపురం, ఆగష్టు 24, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుణి జన్మదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని రంగురంగుల పట్టు వస్త్రాలను ధరించి కృష్ణుడి, గోపికల వేషాధారణలో ముస్తాబయ్యారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టి ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీకృష్ణుని చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఫ్రోబెల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ల్యాదళ్ల కృష్ణ, యాదగిరి, పబ్బ శివశంకర్ గౌడ్, సుంకరి జగన్‌రెడ్డి, ఎంజీఎం పాఠశాల ప్రిన్సిపాల్ గ్యాదంగి సతీష్, తిరుపతి, రమాదేవి, శ్రీ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి భానుచందర్, స్రవంతి, విద్యార్థులు ఉన్నారు.

## ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య

**-చెల్పూర్ గ్రామంలో విషాధం**

*గణపురం, ఆగష్టు 24, ప్రభాతవార్త*



మరో నాలుగు రోజుల్లో పెళ్లి పీటలపై కూర్చునే యువతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని చెల్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..చెల్పూర్ గ్రామానికి చెందిన బటికె సంపత్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కుమార్తెకు వివాహం చేశారు. చిన్న కూతురైన కోమల(250 గ్రాడ్యూయేషన్ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటుంది. మూడేళ్ల క్రితం కోమలకు పెళ్లి సంబంధం కూదుర్చి వరపూజ కూడా చేశారు. కాగా కోమల తనకు పెళ్లి ఇష్టం లేదనడంతో ఆసంబంధాన్ని రద్దు చేసుకున్నారు. ఇటీవల పోచారం గ్రామానికి చెందిన యువకుడితో పెళ్లి సంబంధాన్ని కుదుర్చుకొని 28న ఘనంగా వివాహం చేయాలని పెండ్లి పనుల్లో తల్లిదండ్రులు నిమగ్నమయ్యారు. కాగా శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోమల ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఆత్మహత్య చేసుకున్న కూతురిని చూసిన తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శనివారం మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

**-మండల పంచాయతీ అధికారి వీరస్వామి**

**-గారెపల్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు**

*కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త*

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల భారిన పడకుండా ఉండాలని కాటారం మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని రెడ్డికాలనీ, టీచర్స్ కాలనీ, శ్రీపాద కాలనీ, ఇప్పలగూడెంలలో శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి వారు పలు సూచనలు చేశారు. బయోటెక్ స్ప్రే, ఆయిల్ బాల్స్, శానిటేషన్ పనులను గ్రామ పంచాయతీ సిబ్బందిచే చేపించి ప్రజలకు వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వారితో పాటు కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, కారోబర్ దోమల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## టీబీజీకేఎస్ ఆల్ ఏరియా కేంద్ర కమిటీ సమావేశం

*కోల్‌బెల్ట్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

టీబీజీకేస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో అన్ని ఏరియాల కేంద్ర కమిటీ మరియు వర్కింగ్ కమిటి మీటింగ్ ఈనెల 27న మంగళవారం ఉంటుందని ఆదివారం నాడు ఏర్పాటుచేసిన టీబీజీకేఎస్ అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి ఈ సమావేశానికి సెంట్రల్ ఫిట్ బ్రాంచ్ కమిటీ మెంబర్స్ హాజరవుతారని టీబీటీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## జంగా, శివసేనారెడ్డి, జితేందర్‌రెడ్డిలకు తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

*ప్రభాతవార్త- సుబేదారి:*

తెలంగాణ ఖోఖక్ష అసోసియేషన్ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒళంపిక్ సంఘం చైర్మన్‌గా ఉన్న శ్రీజంగా రాఘవరెడ్డి ఇటీవల తెలంగాణ కోఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయం విధీతమే ఈ సందర్భంగా నేడు హైదరాబాద్ బషీర్ బాగ్‌లో గల పరిశ్రమ భవన్‌లో తెలంగాణ ఖోఖో అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తెలంగాణ క్రీడా సాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, ముఖ్య సలహాదారులుగా ఏ.పీ జితేందర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ ఖోఖక్ష అసోసియేషన్ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024-2025 సంవత్సరానికి గాను ఖోఖో పోటీల నిర్వాహణ కేటాయింపులు జరిపి జంగా రాఘవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, జాతీయ అంతర్జాతీయ రిఫరీలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన నాయిని

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

హనుమకొండ నియోజకవర్గ పరిధిలోని ఐదవ వార్డు కొత్తూరు జెండాలో రూ. 40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్, రోడ్డు మరమ్మత్తుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. స్థానిక కాలనీ వాసులతో ముచ్చటించారు. రోడ్డు నిర్మాణంలో ప్రజల సహకారం ఉండాలని దూరదృష్టితో రోడ్డు పనులకు ఆటంకం లేకుండా చూడాలని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. వార్డులో నీళ్ల(పాతపైపుల వలన) సమస్య ఉంది అని మహిళలు తెలియజేయడంతో వెంటనేమరమ్మత్తులకు నిధులు కేటాయించారు. అనంతరం వార్డులో ఉన్న పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్; నల్లబోలు సతీష్, డివిజన్ అధ్యక్షురాలు స్రవంతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రవణ్, సతీష్, కాలనీ అద్యక్షుడు రాజేశ్వరరావు, సురేష్, వేణు, రమేష్, వెంకటేశ్వర్లు, బంక రాకేష్, యూత్ నాయకులు రాకేష్, సత్యనారాయణ, ప్రశాంత్ శుభాష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాదుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా అధనపు కలెక్టర్

లెనిన్‌వత్సవ్‌టోప్పో

మహబూబాబాద్,ఆగస్టు24,ప్రభాతవార్త



వర్షాకాల సీజన్‌లో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల వైద్యులు, వైద్యసిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని మహబూబాబాద్‌జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా వైద్యరంగంలో ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా కృషిచేయాలన్నారు. క్లినికల్ యాక్ట్-2010 ప్రకారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యపరీక్షల నిమిత్తం వచ్చే వారి వివరాలను ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ రిపోర్టు ద్వారా అధికశాతం విషజ్వరాలు ఎక్కడ వస్తున్నాయనే సమాచారాన్ని తెలుసుకొని ఆ ప్రాంతంలో ముందస్తు వైద్యశిభిరాలు ఏర్పాటు చేయడానికి వీలుంటుందన్నారు. ఇప్పటికే జిల్లాలోని ప్రతి గ్రామంలో ఏఎన్ఎం, ఆశా, వైద్యసిబ్బంది మెడికల్ క్యాంపులు చేసి ఇంటింటా సర్వే నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లు, సబ్‌సెంటర్‌ల ద్వారా విషజ్వరాలు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మురళీధర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెహ్రు, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్‌లు పాల్గొన్నారు.

## కూరగాయాల పంటల సాగుకు రాయితీ సౌలభ్యం

-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న

మహబూబాబాద్,ఆగస్టు24,ప్రభాతవార్త



కూరగాయాల మొక్కలు, పందిళ్లకు ప్రభుత్వం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి వానాకాలంలో టమాట, వంగ, బెండ, బీర, సొర, కాకర, దోస, ఆకుకూరలు, మునగ, కరివేపాకు, పూదీన మొదలైన కూరగాయాల పంటలను వెయ్యి ఎకరాల్లో సాగుచేస్తున్నారని సాగును మరింత ప్రొత్సహించే విధంగా రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. నూతన పంటలైన క్యాబేజి, కాలిఫ్లవర్,బ్రకోలి, రెడ్ క్యాబెజి తదితర నారు మొక్కలను అత్యంత ఆధునిక పద్దతుల్లో ఉద్యాన నైపుణ్యకేంద్రం జీడిమెట్ల, ములుగు నర్సరీల్లో పెంచి రైతులకు ఒక ఎకరాకు రూ.8వేల మొక్కలను రాయితీపై ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సాగునీరు, మంచి భూమి ఇతర వసతులు కలిగిన ఆసక్తిగల రైతులు ఈ నారుమొక్కలను రాయితీపై పొందుటకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు కూరగాయాల సాగు చేసినప్పుడు ఎత్తు మడులు, మల్చింగ్, ట్రెల్లిస్ విధానం, పందిరిసాగు, సేంద్రియ పద్దతులు, వేపనూనె వాడకం, వర్మీ కంపోస్టు తదితర నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు. పూర్తి వివరాలకు సమీప వ్యవసాయ అధికారి, ఉద్యానశాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు24,ప్రభాతవార్త



మండలం లోని మాధవపురం జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ తన భార్య సంకా రాజేశ్వరి జ్ఞాపకార్థం రూ.65వేల విలువైన సైకిళ్లను సమకూర్చి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ చేతుల మీదుగా దూరప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతృత్వం అనేది మానవునికి గప్పొ గుణం అని అది దేవుడిచ్చిన వరం అన్నారు. ఇది సంకా బద్రినారాయణ లాంటి విశాల హృదయం ఉన్న వారికి మాత్రమే సాధ్యమని కొనియాడారు. విద్యార్థులు తమకు కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఈ యెడాది పదొవ తరగతిలో 10/10 గ్రేడ్ తెచ్చుకోవాలని అట్టి విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం చేయించి తన వంతుగా ఆర్థికసహాయం కూడా అందజేస్తానని హామి ఇచ్చారు. ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

కురవి,ఆగస్టు24,ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలకేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణా, గోపికల వేషాధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫిలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

-రుణం తీసుకున్న వారందరికి మాఫి అవుతుంది

-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్,ఆగస్టు24,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండులక్షల రుణమాఫిలో రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణం తీసుకున్న రైతులందరికి కచ్చితంగా రుణమాఫి అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కరైతు నష్టపోకుండా కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వానిదే అన్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకుల మాటలు విని రోడ్లపై ధర్నాలకు దిగొద్దని సూచించారు. రుణమాఫి కాని వారు తక్షణమే కలెక్టర్ కార్యాలయంలో గాని, తహశీల్దారు కార్యాలయంలోగాని, బ్యాంకు అధికారుల దృష్టికి సమస్యను తీసుకొస్తే తక్షణమే రుణమాఫి చేసి తీరుతామని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్,ఆగస్టు24,ప్రభాతవార్త



సిఎం సహాయనిధి చెక్కులను 69మంది లబ్ధిదారులకు శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు. అనారోగాల భారిన పడ్డ వారికి సిఎం సహాయనిధి ఎంతగానో దొహదపడుతుందని అన్నారు. మహబూబాబాద్ మండలంలో 15మంది లబ్ధిదారులకు రూ.4.27లక్షలు, గూడూరులో 10మంది లబ్ధిదారులకు రూ.2.51లక్షలు, కేసముద్రం మండలంలో 13మంది లబ్ధిదారులకు 4.17లక్షలు, నెల్లికుదురు మండలంలో 14మంది లబ్ధిదారులకు రూ.4.71లక్షలు, మానుకోట పట్టణంలో 17మందికి 5.46లక్షల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, డిసిసి ఉపాధ్యక్షులు, పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ,ఆగస్టు24,ప్రభాతవార్త

దీర్ఘకాలంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ మేనేజర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి సబ్బులు, కొబ్బరినూనె, గ్లౌజులు, చీపుర్లు, మాస్కులు, రైన్‌కోట్స్ అందించాలన్నారు. గత 10నెలలుగా పిఎఫ్ రావడం లేదన్నారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. 2016లో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును రాష్టం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాంలాల్, పద్మ, నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## దివ్యాంగులు దేవుని ప్రతిరూపాలు

-జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

మహబూబాబాద్‌రూరల్,ఆగస్టు24,ప్రభాతవార్త



సమాజం లోని దివ్యాంగులం దరు దేవుని ప్రతిరూపాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామరావు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని స్థానిక బాలికల పాఠశాలలో సమగ్ర శిక్ష, అలిమ్కో వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్తాయి ఉపకరణాల గుర్తింపు శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 18సంవత్సరాల లోపు దివ్యాంగ బాలబాలికలకు కావాల్సిన ఉపకరణాల గుర్తింపు ఈ శిభిరంలో చేయడం జరుగుతుందని ఈ సౌకర్యాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో గుర్తించబడిన 114మందిలో 29మంది వినికిడి లోపం, 1దృష్టిలోపం, 23మస్తిష్కపక్షవాతం, 21మంది మానసిక వైకల్యం, 36మంది శారీరక దివ్యాంగులు, 4బహుళ వైకల్యం వారు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీరికి మూడు నెలల్లో సహాయ ఉపకరణాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ చంద్రశేఖర్, డాక్టర్ విజయ్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు కోటయ్య, ప్రధానోపాద్యాయురాలు ఝాన్సీరాణి, నిషత్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ ఎన్నిక

మరిపెడ,ఆగస్టు24,ప్రభాతవార్త





తెలంగాన ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీని శనివారం మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల నూతన అధ్యక్షులుగా నల్ల పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి హఫిజర్, ఉపాధ్యక్షులుగా చందా రవీంద్రకుమార్, మంజు భార్గవి, కార్యదర్శులుగా ఎం.రవి, డి మల్లయ్య, లచ్చిరాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా పి.విష్ణువర్ధన్‌రెడ్డి, చంచు శ్రీశైలంలు వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న ఉపద్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దశల వారిగా ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి నావంతు కృషిచేస్తానని అన్నారు. ప్రభుత్వం సర్దుబాటు పేరుతో మారుమూల ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలను ఏకోపాద్యాయ పాఠశాలలుగా మార్చేందుకు కుట్రలు పన్నుతుందని వెంటనే ఉపసంహరించుకోకపోతే సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## 4వ వార్డు ఆఫిసర్ యాకయ్య కుటుంబానికి భరోసా

-రూ.4,33,700 ఆర్థిక సహాయం అందజేత

మరిపెడ,ఆగస్టు24,ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి 4వ వార్డు ఆఫిసర్ యాకయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబానికి మున్సిపాలిటి వార్డు ఆఫిసర్లు భరోసా కల్పించారు. ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాకయ్య భార్యకు రూ.4,33,700నగదును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు ఆఫిసర్ల సంఘం అధ్యక్షుడు గుర్రాల రాములు మాట్లాడుతూ మాతో కలసి పనిచేసిన మా మిత్రుడు యాకయ్య మా మద్య లేకపోవడం బాధాకరం అన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన తమను తీవ్రంగా కలచివేసిందన్నారు. వార్డు ఆఫిసర్ల సంఘం ఆధ్వర్యంలో వారికి ఆర్థికంగా తొడ్పాటు అందించాలని మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి సూచనల మేరకు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశామన్నారు. సంఘం నాయకులు ప్రభాకర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కురవి,ఆగష్టు24,(ప్రభాతవార్త)



మండలకేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజురైన చెక్కును శనివారం పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్ లబ్ధిదారునికి చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని అన్నివర్గాల ప్రజలకు సమాన న్యాయం అందజేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్ధికంగా ఇబ్బందులో పడ్డవారు సిఎం సహాయ నిధికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నం గణేష్, దైద వీరన్న, దడిగల భరత్‌కుమార్, లచ్చయ్య, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం

**-ఎంపిడివో విజయ**

మరిపెడ,ఆగష్టు24,(ప్రభాతవార్త)



విద్యార్థుల పరిపూర్ణ ఆరోగ్యానికి స్వచ్ఛమైన పరిసరాలు అవసరమని పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం అవుతాయని మరిపెడ ఎంపిడివో పెరిమి విజయ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్, మిని గురుకులం, కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విశ్రాంతి గదులు, వంటశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలుతుండడంతో జ్వరపీడితులను ఐసోలేషన్ చేసి చికిత్స చేయించాలన్నారు. డెంగి వచ్చిన విద్యార్ధికి పలు జాగ్రత్తలు వివరించారు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఇంటికి పంపించాల్సిందిగా ఇంచార్జ్ ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణి

ప్రభాతవార్త- సుబేదారి:



సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్య పురి గోపాలపు రం హనుమకొండ జిల్లా పక్షాన రాష్ట్ర వయోవృద్దులు కన్సర్వేషన్ హైదరాబాద్ వారి సహకారం తో ప్రాథమిక పాఠశాల మడికొండలోని విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణి కార్యక్రమము చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రధాన ఉపాధ్యాయుడు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా దామెర నర్సయ్య డిఎస్పి రిటైర్డ్ అధ్యక్షులు, మూల ఐలయ్య కాజీపేట మండల అధ్యక్షుడు కార్యదర్శి తీరాల యుగేందర్ సంయుక్త కార్యదర్శి మార్క రవీందర్‌గౌడ్ కార్యవర్గ సభ్యులు గుంటి సాంబయ్య, లింగయ్య పాల్గొని విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి కార్యక్రమము విద్యార్థుల దేశభక్తి గేయాలతో ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా దామెర నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుసతకాల పంపిణి కార్యక్రమము విజయవంతంగా అమలు జరుపుతున్నట్లుగా తెలియజేస్తూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలకనుగుణంగా విద్యను అభ్యాసించాలని తల్లిదండ్రులు తాతలు నానమ్మలు అమ్మమ్మలు గురువుల పట్ల పూజాభావముతో అంకితభావంతో పట్టుదలతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎంచుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకోనుటకుగాను పట్టుదలతో తల్లిదండ్రులు ఆశయాల కనుగుణంగా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించి భావి భారత పౌరులుగా దేశ కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామికి లక్ష పుష్పార్చన

నర్సంపేట, ఆగష్టు 24, (ప్రభాతవార్త)



శ్రీభూనీల సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం నర్సంపేట శనివారం రోజున ఉదయం 11 గంటలకు వెంకటేశ్వరస్వామికి లక్ష పుష్పార్చన మహావైభవోపేతముగా జరిగినది. భక్తులందరూ కూడా సమాయానికి ఆలయానికి వచ్చి స్వామివారికి జరిగే పుష్పాకైంకర్యమును కనులారా దర్శించి స్వామివారికి జరిగే పుష్ప కైంకర్యమును కనులారా దర్శించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంపన్నుబై రామానుజాచార్యులు స్వామివారి యొక్క విశేషమును భక్తులకు తెలియజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వెంశెట్టి శ్రీనివాస్, దుబ్బ రమేష్, సుధాకర్ భక్తులు, రేణుక, కల్పన, సుకన్య, సంధ్య, శిరీష, లక్ష్మి, శైలజ, స్రవంతి, సరిత, భక్తులందరు కూడా పుష్పార్చనను తిలకించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, ఆగష్టు 24, (ప్రభాతవార్త)



మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన నాగులగాని రమాదేవి శ్రీనివాస్ దంపతులకు కుమార్తె శ్రావణి అవినాష్ వివాహ వేడుకలకు హాజరై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరివెంట పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, తాజా మాజీ సర్పంచ్ నాగులగాని సలేంద్ర నాగేశ్వరరావు, పార్టీ ప్రచార కార్యదర్శి గుండు శ్రీదర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జంగిలి వెంకట్‌రాజ్, నాయకులు జంగిలి రాజు, కొల్లూరు శంకర్, ఇంగోలి విజేందర్, సంఘ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చెన్నారావుపేట, ఆగష్టు 24, (ప్రభాతవార్త)

మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించే ఉద్దేశంతో వివిధ పండుగలను ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం జయ తెలిపారు. ఈ సందర్బంగా కృష్ణుడి వేషాలు వేసి విద్యార్థులను అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉట్టి కొట్టే ఆనందోత్సవాలతో కృష్ణాష్టమి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మొగిళి సుందర్, సిహెచ్ మాధవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, రమాదేవి, వర్దెల్లి సతీష్‌కుమార్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జావెద్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.



# తొర్రూరు వార్త

## తొలి తెనుగు పత్రిక శతసంవత్సర వేడుక

ఇనుగుర్తి,ఆగష్టు 24, (ప్రభాతవార్త)



నాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలను ప్రజలకు తెలియచెప్పటానికి నేటి ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కవి,రచయిత ఒద్దిరాజు సతీరామచంద్రరావు, రాఘవ రంగారావు కలిసి 1922 ఆగష్టు 22స్థాపించి వందసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఈ నెల 27న శతసంవత్సర వేడుకలు నిర్వహించుకునెందుకు సిద్దమవుతున్నారు.

## ధీనస్థితిలో వాలిబాల్ కోచ్

ఇనుగుర్తి,ఆగష్టు 24, (ప్రభాతవార్త)



వాలిబాల్ ఆటలో ఇనుగుర్తి గ్రామం ప్రసిద్ధి చెందింది. మండల కేంద్రం నుండి రాష్ట్రానికి,దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులను తయారు చేసిన గురువు బిక్షపతి నేడు ఆర్ధికస్తోమతలేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూడటం పలువుర్ని కలిచి వేస్తుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన సట్ల బిక్షపతి వాలిబాల్ కోచ్‌గా ఎందరినో క్రీడాకారులను తయారుచేసి పలువురు క్రీడల్లో ఉద్యోగాలు పొందటానికి విశేషంగా కృషిచేసిన ఆయన నేడు గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాదపడ్డున్నారు.కాగ విషయం తెలుసుకున్న పూర్వ క్రీడా విద్యార్థులు ఒరుగంటి మురళి,గాదుడుల వీరన్న,మధు తమవంతు సహాయంగా కొంత మొత్తాన్ని అందచేశారు.ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసి దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఆయనను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఇనుగుర్తి,ఆగష్టు 24, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని బాలికల గురుకుల కళాశాలలో 2024..25 విద్యా సం.నకుగాను స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు.ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ....ప్రథమసంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని,10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 27న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నందు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సిఈసిలో 10సీట్లు, ఎచ్ఈసిలో 7సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్మిషన్లు కావల్సిన వారు తమతమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చిన్నగూడూరు,ఆగష్టు24,(ప్రభాతవార్త)





తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ చిన్నగూడూరు మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం తెలిపారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో విజయరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న బిల్లులను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలన్నారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా జి.వెంకట్రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎన్.కృష్ణ, హారతి, కార్యదర్శులుగా నాగేశ్వర్, సుధాకర్, స్వప్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ఎన్నికకు ఎన్నికల అధికారిగా ఎస్.విష్ణువర్ధన్, ఎన్నికల పరిశీలకులుగా సువర్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, ఉస్మాన్, సత్యం, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# చోరి కేసును చేదించిన ఖానాపురం పోలీసులు



ఖానాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదిన మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి లత ఇంట్లో చోరి జరుగగా కొన్ని గంటల వ్యవధిలోనే ఖానాపురం ఎస్ఐ రఘుపతి ఆధ్వర్యంలో చోరికేసును చేదించారు. శనివారం స్థానిక పోలీస్టేషన్‌లో ఇంచార్జి సిఐ చంద్రమోహన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సాదు రాజు హైదరాబాద్‌లో వంట పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తూ చిల్లర దొంగతనాలు చేస్తూ ఉండేవాడు. ఇటీవల నర్సంపేటకు వచ్చినప్పుడు తాళాలను వేసిన ఇండ్లలో చోరికి పాల్పడేవారు. ఇదే గ్రామంలో ఇటీవల ఖానాపురం మండల కేంద్రానికి చెందిన లత ఇంట్లో దొంగతనానికి పాల్పడగా పోలీసులు విచారణ చేపట్టారు. హనుమాన్ సెంటర్‌ల్లో అనుమానస్పదంగా సంచరిస్తున్న రాజును పట్టుకొని విచారించగా రాజు నుండి పూర్తి వివరాలు తెలిసాయి. రాజు నుండి 10 గ్రామాల బంగారం, 15 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంటల వ్యవధిలోనే కేసును చేదించిన ఎస్ఐ రఘుపతితో పాటు సిబ్బంది సుమన్, రవీందర్, రమేష్, ఇబ్రహీం, హోంగార్డులు ఎర్రయ్య, రమేష్, రాంబాబుతో పాటు ఉన్నతాధికారులు అభినందించారు.

# దొంగల ముఠా అరెస్ట్

**-రూ.76.500 విలువగల వెండి, బంగారు ఆభరణాలు స్వాదీనం**

**-టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్**

మహబూబాబాద్,ఆగస్టు24,ప్రభాతవార్త

మహబూబాబాద్ పట్టణంతో పాటు చెన్నరావుపేట మండలంలోని తిమ్మరాయునిపహడ్ గ్రామంలో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. శనివారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం 24వ తేది ఉదయం సిఐ ఆదేశాల మేరకు ఎస్సై బి.విజయ్‌కుమార్ తన సిబ్బందితో కేసముద్రం రోడ్డులోని మహర్షి స్కూల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈదులపూసపల్లి నుండి ఇద్దరు వ్యక్తులు స్కూటిపై వస్తుండగా అనుమానం వచ్చి వారిని ఆపి తనిఖీ చేసే క్రమంలో వారు పారిపోవుటకు ప్రయత్నించగా వెంటనే వారిని పట్టుకొని తనిఖీ చేయగా స్కూటి డిక్కిలో కొన్ని వెండి, బంగారు వస్తువులు ఉండగా అవి ఎక్కడవి అని అడుగగా ఈ నెల 13న మహబూబాబాద్ పట్టణంలోని ఎన్‌టిఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న ఇంటి వెనకాల తాళం పగులగొట్టి ఇంటోని టేబుల్‌డ్రాలో ఉన్న వెండి, బంగారు వస్తువులతో పాటు రూ.10వేలను దొ ంగతనం చేసి వాటిని ఖర్చు చేసినట్లు తెలి పారు. మిగిలిన బం గారు వస్తువులను ఈ రోజు విక్రం యించ డానికి వెళ స్తున్నామని తెలిపారు. అంత ేగా కుండా సదరు వ్యక్తు లు సోడ శేఖర్ అనే అనుమానితునితో కలసి చెన్నరావుపేట మండలం తిమ్మరాయునిపహడ్ గ్రామంలో దొంతనానికి పాల్పడ్డట్లు నేరం ఒప్పుకోగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌నిమిత్తం కోర్టుకు పంపడం జరిగిందన్నారు. నిందితుల్లో నెక్కొండ మండలం బిసి కాలనికి చెందిక సంపంగి శేఖర్, పంజాల రాజేష్‌లు ఉన్నట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, సిసిఎస్ ఎస్సై లింగయ్య, క్రైమ్ సిబ్బంది, ఐటికోర్ సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా డిఎస్పి తిరుపతిరావు, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు అభినందించారు.



# విద్యుద్ఘాతానికి గురైన విద్యార్థి ఉపాధ్యాయులపై పేరెంట్స్ ఆగ్రహం

కేసముద్రం, ఆగస్టు 24, ప్రభాతవార్త



మండలంలోని కల్వల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థి భూక్య చరణ్ శనివారం విద్యుద్ఘాతానికి గురై గా యపడ్డాడు. ఇనుగుర్తి మండలం తారా సింగ్‌తండాకు చెందిన చరణ్ కల్వల హైస్కూల్‌లో 9వ తరగతి చదు వుతున్నాడు. మధ్యాహ్నం సవ ంయ ంలో తోటి విద్యార్థులతో ఆట లాడుతున్న సమయంలో మొరంతో పాఠశాల ప్రాంగణంలోకి వచ్చిన ఓ వ్యాన్ పైన వేలాడుతున్న విద్యుత్ తీగల కారణంగా లోనికి వెళ్లలేని పరి స్థితి ఉండగా అక్కడ ఉన్న ఉపాధ్యాయుల సూచన మేరకు చరణ్ ఆ విద్యుత్ తీగలను పక్కకు తీసే ప్రయత్నంలో విద్యుద్ఘాతానికి గురయ్యాడని స్థానికులు తెలిపారు. వెంటనే చరణ్‌ను పక్కనే ఉన్న పిహెచ్‌సికి చికిత్సకై తరలించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# వ్యక్తి రిమాండ్

దేవరుప్పుల, ఆగస్టు 24 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలోని కడవెండి గ్రామంలో గతనెల 3న సుడిగాలి వెంకటయ్యను బెల్లి అజయ్ అనే వ్యక్తి దాడిచేశాడని సుడిగాల రంజిత్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. శనివారం కడవెండి గ్రామానికి చెందిన బెల్లి అజయ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా అతడికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. దేవరుప్పుల మండలంలో ప్రజలు ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని ఎస్ఐ సూచించారు.

# ద్విచక్ర వాహన దొంగ అరెస్ట్

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :

ద్విచక్ర వాహన దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా బచ్చన్నపేట పోలీసులు చౌరస్తాలో పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతని వద్ద ఉన్న టీవీఎస్ ఎక్సెల్ 100టీఎస్ 27డి 4742బైక్ ఉండగా అతనిని తనిఖీ చేయగా పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకుని విచారించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన షేక్ ఖయ్యూం ఈనెల 21న బచ్చన్నపేటలోని ఎస్వీ గార్డెన్‌లో పెళ్లి జరుగుతుండగా వెళ్లి అక్కడ భోజనం చేసి పార్కింగ్‌ప్లేస్‌లో గల టీవీఎస్ బండిని చూసి తాళంచెవి దానికే ఉండగా దొంగిలించినట్లు తెలిపాడన్నారు. నిందితుడు ఖయ్యూంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, నార్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ కొమరవెల్లి సదానందం, గౌడ సంఘం నాయకులు ఒనగోని చంద్రమౌళి పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను లోనై బిఆర్ఎస్ బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనివారం వీరేశలింగం,గ్రామ కమిటీ అధ్యక్షులు ఒరుగంటి రాజయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి ఈర్ల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒనగోని సంతోష్, సారంగపాణి, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మొరం టిప్పర్లు పట్టివేత

ఐనవోలు,ఆగస్టు24,ప్రభాతవార్త



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంకొండపర్తి గ్రామ శివారులో పెద్దమ్మ దేవాలయం సమీపంలో ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మొరంను టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు అట్టి ప్రాంతానికిచేరుకుని మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అట్టి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.కానిస్టేబుల్స్ మేర శ్రీనివాస్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మానుకోట నర్సింహనగర్‌లో దొంగతనం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు24,ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని చిరువ్యాపారి ఇంట్లో దొంగలు పడి తులం బంగారం, తులం వెండి, రూ.7వేల నగదును అపహరించిన సంఘటన శనివారం జిల్లాకేంద్రంలోని నర్సింహనగర్‌లో చోటుచేసుకుంది. ఇంటి యజమాని మంజులమురళికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం వారు చిరువ్యాపారం నిమిత్తం ఇంటికి తాళాలు వెసి వెళ్లి వ్యాపారం ముగిసాక తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో వారు ఇంట్లోకి వెళ్లి చూసే సరికి బంగారం, వెండి, నగదు లేకపోవడంతో కన్నీటి పర్యాంతమైనట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# 25 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టివేత

కొత్తగూడ ఆగస్టు 24 ప్రభాతవార్త

అక్రమంగా తలిస్తున్న 25 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టిన సంఘటన మండలంలోని పోగుళ్ళపల్లి గ్రామంలో శుక్రవాకం రాత్రి చోటుచేసుకుందని ఎస్సై పి కుశకుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రభుత్వం పేదప్రజలకు పంపీనీ చేయ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని అనే విశ్వయనీయ సమాచారంతో ఎస్సైతమ సిబ్బందితో వెళ్లి సుమారు 25 క్వింటాల బియ్యాన్ని మరియు రవాణా చేస్తున్న బొల్లెరో ట్రక్ ను సీజ్ చేసుకొని అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తి రాగి ఉపేంద్ర చారీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# దరఖాస్తుల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**రఘునాథపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను సంబంధిత అధికారులు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి, నిడిగొండ పరిధిలోగల సర్వేనంబర్‌ల ఆధారంగా స్థలాల రెగ్యులరైజేషన్‌ను ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పరిశీలించారు. ఈసందర్భంగా సదరు భూములు, ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా స్థలాల దరఖాస్తుల వివరాలను యాప్‌లో నమోదుచేస్తూ కలెక్టర్‌కు వివరించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్‌లో ఉన్న ఒక్కొక్క ఎంపికలను కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల, టౌన్‌ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.

**విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి..:**
మండలంలోని ఖిలాషాపురం గ్రామ పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు మంచి శుచి రుచిరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అలాగే స్టోర్ రూంలో నిల్వ ఉన్న పప్పు, బియ్యం, గుడ్లు, తదితర వాటిని తనిఖీచేసి ఎక్కువ కాలం నిల్వ ఉంచిన పురుగుపట్టిన, తేదీ అయిపోయిన సరుకులను ఉపయోగించరాదని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ క్రమంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా తీర్చిదిద్దిన మౌళిక వసతులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని మరింతగా పెంచాలని సంబంధిత ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను ఆరాతీశారు. విద్యార్థులు ప్రతీరోజూ బడికి రావాలని, పాఠాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలని సూచించారు. మంచిగా చదువుకుంటేనే భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ యుగంధర్, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### చట్టాలపై అవగాహనతోనే

# ప్రతి ఒక్కరికి న్యాయం

## బాలికలు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ పొందాలి
## మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్

**మరిపెడ, ఆగస్టు 24, ప్రభాతవార్త**
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బాలికల సంరక్షణ కోసం మన రాజ్యాంగం పలు చట్టాలను రూపొందించిందని మహబూబాబాద్ జిల్లా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి సురేష్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని టిజిఎస్‌డబ్ల్యూఆర్ (నర్సింహులపేట) బాలికల పాఠశాల, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరితతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటుగా సెల్ఫ్‌డిఫెన్స్ శిక్షణ పొందాలన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే శారీరక ధృఢత్వం కోసం వ్యాయామం చేయాలన్నారు. విద్యార్థినులు తమ పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు, గురువులకు వెంటనే తెలియజేయాలన్నారు. సోషల్‌మీడియాలో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చెయొద్దన్నారు. ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్‌కుమార్, గురుకుల పాఠశాల ఎస్‌విపి భారతి, పిఈటి సంతు, జేవిపి గౌతమి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గత రోడ్లన్నీ బురదమయం

## నడవడానికి సైతం వీలు లేకుండా ఇబ్బంది పడుతున్న తండావాసులు
## పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్తుల ఆవేదన
## రహదారి మధ్యలో తిష్టవేసిన దోమలు

**నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త**
ఓ పక్క సీజనల్ వ్యాధులు, మరోపక్క గ్రామంలో అంతర్గత రోడ్లు నడవడానికి సైతం ఇబ్బంది పడుతూ గ్రామస్తులు బిక్కు బిక్కుమంటూ నడవడానికి సైతం ఇబ్బంది పడుతూ గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లబుచ్చుతున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. నెల రోజుల నుండి కురుస్తున్న అడపా దడపా వర్షాలకు గ్రామంలోని అంతర్గత రోడ్లు బురదబయం కావడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని అంతర్గత రోడ్లు వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారిని తెలిపించే విధంగా గుంతల మయమై ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. వర్షపు నీరు రహదారిపై ఉన్న గుంతలో నిలిచిపోవడంతో దోమలకు నిలయంగా మారి వ్యాధుల భారిన పడుతున్నామని గ్రామస్తులు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సైతం మా ఇబ్బందులు బాధలు పాలకులకు, అధికారులకు పట్టవా అని సూటి ప్రశ్న వేస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వం గిరిజన తండాలలో పక్కా అంతర్గత రోడ్లు వేయడంతో పాటు గ్రామాలలోని దళిత గిరిజన కాలనీలలో పక్కా రహదారుల ఏర్పాటు చేయాలని సంకల్పం తీసుకున్నప్పటికీ సంకల్పానికి అనుగుణంగా అభివృద్ధి జరకకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ గ్రామాలలో నడవడానికి వీలు లేకుండా ఉన్న అంతర్గత రహదారుల సమస్యను పరిష్కరించి పక్కా రోడ్డు నిర్మించడంతో పాటు దోమల భారిన పడి వ్యాధుల పాలు కాకుండా గ్రామస్తులను కాపాడాలని అధికారులను ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అంతర్గత రోడ్లపై నిలిచి ఉన్న మురుగు నీటిని తొలగించి దోమల నివారణ కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు డిమాండ్ చేశారు.





# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

## నగర మేయర్ గుండు సుధారాణి
## టౌన్ పాన్లనింగ్ అధికారులతో సమావేశం

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి నగర వాసులను కోరారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని నగర ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై పూర్తి అవగాహన కలల్పించడంతోపాటు సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేకర్ ఐటి మేనేజర్ రమేష్, టౌన్ ప్లానింగ్ అధికారులు అనిల్ శ్రీకాంత్ రోజా రెడ్డి అవినాష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




# విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# పల్లెల్లో ఎన్నికల సందడి

**-పాతరిజర్వేషన్లేనా...**

**-ఆరు నెలలుగా ప్రత్యేక పాలన**

**-వార్డు మ్యాపింగ్, ఓటరు జాబితాపై శిక్షణ..**

**-కొన్నిచోట్ల తాజా మాజీ సర్పంచ్‌లు**

**-మరికొన్ని చోట్ల అధికార పార్టీ శ్రేణులు**

**-ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నాలు**

**-ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నాయకులు**

**-రిజర్వేషన్లపై అంతర్మథనం**

*పరకాల- ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆశావాహులు ఎప్పుడెప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎన్నికలకు సమయం పట్టే అవకాశం ఉండటంతో అప్పటిదాక ప్రజల్లో ఉంటూ మద్దతు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. పరకాల నియోజకవర్గంలో 129 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటికి ఈ ఏడాది జనవరి 31తో గడువు ముగియడంతో ఆరు నెలలు ప్రత్యేక పాలన విధించారు. ఈ సమయం కూడా జులైతో ముగియగా పొడిగింపు అనివార్యమైంది. ఆరు నెలలు గడిచినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఎన్నికల కోసం ఎదురుచూసినా గ్రామ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో హల్‌చల్ చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం మొదలుపెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీలో ఉంటాయని సంకేతాలు ఇస్తున్నారు. కొన్ని చోట్ల ప్రజల్లో పేరున్న తాజీమాజీలు మళ్లీ ప్రజల మధ్య ఉంటుండగా, మరికొన్ని చోట్ల అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తనమదేనని తాముంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రత్నాలు చేస్తున్నారు. ఒక్కో గ్రామంలో నలుగురు ఐదుగురు ఆశావాహులు తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఐదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన సర్పంచ్‌లే 90 శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. దీంతో గ్రామాల్లో ఆశావాహుల సందడి నెలకొంది.



**-ఆరు నెలలుగా ప్రత్యక్ష పాలన....**

దాదాపు ఏడాదిగా పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. వానకాలం సీజనల్ రోగాలు ప్రభలకుండా కనీసం బ్లీచింగ్ ఫౌడర్ చల్లడానికి కూడా పంచాయతీల్లో నిధులు కరువయ్యాయి. కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లో అప్పట్లో ట్రాక్టర్ల రుణాల ఈఎంఐలు చెల్లించడానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనట్లు ప్రభుత్వం ప్రకటించినా ఇంకా అనేక పంచాయతీ ఖాతాల్లో జమకాలేదని మాజీ సర్పంచ్‌లు వాపోతున్నారు. మరోవైపు ప్రజలకు ప్రత్యేకధికారులు అందుబాటులో లేకపోవడం మూలంగా పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రస్తుతం నియమితులైన ప్రత్యేకాధికారులు తమ శాఖల పనులకే పరిమతమవుతూ సభలు, సమావేశాలకు మాత్రం హాజరవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది

**-వార్డు మ్యాపింగ్, ఓటరు జాబితాపై శిక్షణ....**

సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కార్యచరణ ప్రారంభించింది. ఇందుకోసం వార్డుల మ్యాపింగ్ ఓటరు జాబితా తయారుపై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అధికారులు శిక్షణ ఇచ్చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్‌కు కొన్ని నెలల ముందే ఓటరు జాబితా సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనకు జిల్లా నుండి డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఎంపిక చేసి శిక్షణ ఇప్పించారు. ముందుగావ ఆర్డుల మ్యాపింగ్, వార్డుల వారిగా ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియపై అవగాహన కల్పించారు. వీరు రూపొందించిన జాబితాను జిల్లా అధికారులు పరిశీలించి ఓటరు తుది జాబితాను వెల్లడిస్తారు.

**-పాత రిజర్వేషన్లేనా....**

గత ప్రభుత్వం పంచాయతీల్లో రిజర్వేషన్ల గడువు పది సంవత్సరాలు పెంచుతూ చట్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీకులగణన చేపట్టిన అనంతరం వాటి ఆధారంగా రిజర్వేషన్లలో మార్పులు తీసుకురావాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఈ ప్రక్రియ వ్యయ ప్రయాసాలతో కూడుకొని ఉండటం, సమయాభావం కారణంగా పాత రిజర్వేషన్ల ఆధారంగానే ఎన్నికలు జరుగతాయని విశ్లేషకులు అచనా వేస్తున్నారు.

పల్లెల్లో ఎన్నికల సందడి నియోజకవర్గ వ్యాప్తంగా పెల్లోల్లో గ్రామ పంచాయతీల ఎన్నికల సందడి నెలకొంది. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో అందరిఊపు సర్పంచ్ ఎన్నికలపై పడింది. అప్పటి వరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ కోసం పనిచేసిన గ్రామస్థాయి నేతలు చాలామంది ఈ సారి సర్పంచ్ లేదా, ఎంపిటిసిగా పోటీ చేయాలన్న ఉత్సాహంతో ఉన్నారు. ఓటర్లకు దగ్గరయ్యేందుకు వివిధ కార్యక్రమాలను చేస్తున్నారు. పండుగలు, వివిధ ముఖ్యమైన రోజుల్లో గ్రామాల్లోనే ఉంటూ ఓటర్లను ప్రసన్నతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఇప్పటి నుంచే ఎన్నికల సందడి మొదలైనట్లుగా కనిపిస్తోంది. జనాలు ఎక్కడ కలిసినా బాగున్నావా అంటూ పలకరింపులు మొదలు పెడుతున్నారు. ఎలాగైనా ఈ సారి సర్పంచ్ అవకాశం కల్పించాలని ఓటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎన్నికల నిర్వాహణఖు ఓటరు జాబితాను రూపకల్పన చేస్తున్నారు. ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లంతా ఒకే దగ్గరకు చేర్పించే పనిలో ఉన్నారు.

## గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

*పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త*

బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరకాల పట్టణానికి చెందిన పాలకుర్తి తిరుపతిని శుక్రవారం పార్టీ అదిష్టానం నియమించింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో బిజెపిని మరింత బలోపేతం చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్య పరుస్తానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లానన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ అదిష్టానం జిల్లా స్థాయి పదవీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషణ్‌రెడ్డి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డాక్టర్ పెసరు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మాలోతు తిరుపతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితుడికి చెక్కును అందించిన ఎమ్మెల్యే రేవూరి

*పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త*

విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన బదావత్ ఈశ్వర్‌కు విద్యుత్ షాక్ నుండి మంజూరైన రూ.3లక్షల 60వేల రూపాయల చెక్కును పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అందజేశారు. పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం నందనాయక్‌తండా గ్రామానికి చెందిన బాదవత్ ఈశ్వర్ గత కొద్ది రోజుల క్రితం పొలం వద్దకు వెళ్తున్న ఈశ్వర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయాలపాలవ్వగా విద్యుత్ శాఖ నుండి మంజూరైన రూ.3లక్షల60వేల రూపాయల చెక్కును ఆయన నివాసంలో శనివారం బాధితునికి ఎమ్మెల్యే అందజేసి ఈశ్వర్ కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి నరసింహారావు, ఏఈ సంతప్‌రెడ్డి, విక్రమ్, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త*



పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి, అభివృద్ధిలో ముందు ఉంచాలనే తన ఆలోచనకు తగ్గట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి కోరారు. శనివారం పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాల్సిన మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం విడాలని, పనులను వేగం చేస్తూ పనులు చేయించాల్సిన అధికారులు అనుకున్న స్థాయిలో పనిచేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులు ప్రణాళిక బద్ధంగా అత్యవసర పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిదులు కేటాయించాలని తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి కోరగా ఈ నెల 18న ఇంచార్జి మంత్రి పరకాలకి వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలకు త్రాగునీటిని ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. అధికారుల సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ నరసింహ, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై ఏది చిత్తశుద్ధి...?

**-ఆత్మకూరులో రైతుల పోరు...**

**-రైతులతో కలిసి ధర్నాలో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, ఆగస్టు 24,ప్రభాతవార్త*

రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రాష్ట్రంలో సగం మందికి కూడా రుణమాఫీ చేయకపోవడం సర్కారు చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతున్నదని పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు రుణమాఫీపై ప్రభుత్వంలోని మంత్రులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు ఇష్టారాజ్యాంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రంఎడు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలలో రైతులను ఆగం చేసి మళ్లీ మోసం చేయవద్దని సూచించారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అయ్యే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ రణం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యేకు రైతుల మీద ప్రేమ ఉంటే సొసైటీలు, బ్యాంకులలో పర్యటించి ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారో... ఇంకా ఎంతమందికి చేయాలో లెక్కలు తీయాలన్నారు. ఆత్మకూరు సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయని అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామెర, ఆత్మకూరు మండలాల రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.